published from Vijayawada

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:07 | శుక్రవారం | మే 09, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.14 | Issue No. 07 | Friday | 09 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# హంద్రీనీవా సుజల స్రవంతి పూర్తికి సీఎం చంద్రబాబు సంకల్పం

-ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ మేర కాలువ పనులకు రూ.3,873 కోట్లు కేటాయింపు

-కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు పెరగనున్న నీటి సామర్థ్యం

-5 నెలల కాలంలో లక్ష్యం మేర పనులు..వచ్చే నెలకల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం

-గత టీడీపీ హాయంలో హంద్రీనీవా ప్రాజెక్టు పై రూ.4 వేల కోట్లు పైగా ఖర్చు...

-కూటమి ప్రభుత్వంలో మళ్లీ శరవేగంగా పనులు

-అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో ప్రాజెక్టు





## పనుల పరిశీలించనున్న సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం పనులు వేగవంతం చేసి... త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదలగా ఉన్నారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు నిర్మాణం పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు

మిగతా 2లో






# ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు!

-మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది

-స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్ జి యూనిట్

-రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎఫ్ డిఐ శ్రీసిటీ ఎల్ జి యూనిట్

-స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఎపి

-ఎల్ జి శ్రీసిటీ యూనిట్ కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ

ప్రజాభూమిప్రతినిధి,తిరుపతి:

రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది.

మిగతా 2లో

# ఏపీ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు

## - కేబినెట్ సమావేశంలో ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. 31 అంశాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేరుస్తూ చట్ట సవరణ చేసేందుకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ. 10,000 నుంచి 20,000కు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే మత్స్యకారులకు ఈ నిధులు ప్రభుత్వం పంపిణీ చేసింది.రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే అంశంపై కేబినెట్‌లో చర్చించి, ఆమోదించారు. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టేందుకు కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. వైఎస్సార్సీపీ హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న మూడు బిల్లులను వెనక్కి తీసుకునేలా కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ చట్ట సవరణ బిల్లు 2019, కార్మిక చట్ట సవరణ బిల్లు 2019, ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు 2019 లను వెనక్కు తీసుకోవాలని కేబినెట్‌లో ప్రతిపాదించారు.అమరావతి రీ స్టార్ట్ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని మోదీకి కేబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ ఆమోదించింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై కేబినెట్‌లో చర్చించారు. దేశ సరిహద్దులో యుద్ధ వాతావరణంపైనా మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. తీర ప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమలు, ఇతర కీలకమైన ఇన్స్టలేషన్‌ల వద్ద తీసుకోవాల్సిన



జాగ్రత్తలు వంటి అంశాలపై కూడా మంత్రులతో చర్చించినట్లు తెలుస్తోంది.అదే విధంగా ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీలకు కేబినెట్ అభినందనలు తెలిపింది. పాక్‌పై కేంద్రం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ప్రధానికి అభినందనలు తెలుపుతూ ఏపీ కేబినెట్ తీర్మానం చేసింది. పాక్‌పై దాడికి సిందూర్ అనే పేరు పెట్టడంపైనా కేబినెట్‌లో చర్చించారు.

## సీఎం చంద్రబాబు భద్రత - పటిష్ట చర్యలకు డీజీపీ ఆదేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆపరేషన్ సిందూర్ తరువాత వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణ, వీఐపీల భద్రతపై ఉన్నతాధికారులు హైలెవల్ రివ్యూ చేశారు. ప్రస్తుత పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాతో పాటు ఉన్నతాధికారులు సమీక్షకు హాజరు అయ్యారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సెక్యూరిటీ విషయంలో పటిష్ట చర్యలకు డీజీపీ ఆదేశించారు. మరింత పటిష్టంగా సీఎం చంద్రబాబు భద్రతా చర్యలు ఉండాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ అధికారులకు డీజీపీ తెలిపారు.సెక్యురిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఎక్కడా రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు.భద్రతా చర్యల విషయాన్ని ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మేర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

# హైదరాబాద్‌లో భారీ ర్యాలీ.. పాల్గొన్న సీఎం, మంత్రులు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-




భారత సైన్యం చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" విజయాన్ని సూచిస్తూ, ఉగ్రవాదంపై భారత దేశం చూపిస్తున్న దృఢ సంకల్పానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో శక్తివంతమైన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా జాతీయ జెండాను భుజాన వేసుకొని పాల్గొనడం విశేషం. సెక్రటేరియట్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు సాగి, అక్కడి నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టెర్రరిస్టుల దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించడంతో పాటు, వారిని స్మరిస్తూ ఒక నిమిషం మౌనం పాటించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మన ఆడబిడ్డల నుదిటి నుంచి సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాద శక్తులకు భారత సైన్యం గుణపాఠం చెప్పింది. దేశ భద్రతపై దాడి చేసే శక్తులకు ఈ భూమిపై స్థానం ఉండదని," స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో దేశం ఏకమై ఉందని, రాజకీయ విభేదాలు గమనార్హంగా ఉండవని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి మద్దతుగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేస్తూ, "మా శాంతి స్వభావాన్ని బలహీనతగా భావించవద్దు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రశక్తులకు సమాధానంగా నిలిచింది," అని వ్యాఖ్యానించారు.

# పేర్లు రాసుకొని పెట్టుకోండి.. ఎవ్వరినీ వదలం

-రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి

-చంద్రబాబు కన్నా దిగజారిన నాయకుడు ఎవరూ ఉండరు

-జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం

-కూటమి పాలనలో ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది

-హామీలు అమలు చేయకుండా చంద్రబాబు అందర్నీ మోసం చేశాడు

-ఇంకా మూడేళ్లు ఇలాగే గట్టిగా పోరాడుదాం..

-కచ్చితంగా మన ప్రభుత్వమే వస్తుంది: వైయస్ జగన్ భరోసా

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి ఎవ్వరినీ వదలం.. సప్త సముద్రాల అవతల ఉన్నా విడిచిపెట్టమని, అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదామని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హెచ్చరించారు. కేవలం వైయస్ఆర్‌సీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను.. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్న దుర్మార్గం.. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుందన్నారు. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు అని వైయస్ జగన్ వార్నింగ్ ఇచ్చారు. వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సి పాలిటీ, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం వైయస్ఆర్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఎంపీపీల ఉప ఎన్నికల్లో టీడీపీ అక్రమాలు.. పచ్చ గూండాల దాడులను ఎదుర్కొన్న వారి ని వైయస్ జగన్ అభినందించారు. అలాగే, పార్టీ భవిష్యత్తు కార్యక్రమాల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ మాట్లాడారు.

ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా నమస్కారం. మీరంతా తెగువ చూపిన పరిస్థితుల మధ్య, మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేస్తున్నారు.ఈ పరిస్థితుల మధ్య తులసి మొక్కల్లా, తెగువ చూపించి, విలువలతో కూడిన రాజకీయాలకు అర్థం చెప్పి, వాటిని చంద్రబాబుకు చూపి, నిలబడిన మీ అందరికీ మీ జగన్ హ్యాట్సాఫ్. రాజకీయాల్లో ఉన్నప్పుడు విలువలు, విశ్వసనీయత ఉండాలి. కానీ వాటన్నింటినీ దిగజార్చారు చంద్రబాబు. ఈ పరిస్థితి చూడాల్సి వస్తుందని అనుకోలేదు.రామకుప్పంతో ఒక ఎంపీటీసీ చనిపోతే, ఉప ఎన్నిక జరిగింది. అక్కడ మొత్తం 16 మంది వైయస్ఆర్‌సీపీకి చెందినవారే. అయినా అక్కడ చంద్రబాబు తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టి, 6 గురిని ఇక్కట్టుంచి లాక్కునే ప్రయత్నం చేయడంతో పాటు, మన పార్టీ ఎంపీటీలు ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసుల ద్వారా అడ్డుకున్నారు.కోరం లేకపోయినా, కేవలం 6 గురు మాత్రమే అటువైపు వెళ్లినా, ఏకపక్షంగా డిక్లేర్ చేసుకున్నారు. రొద్దం మండలంలో మొత్తం 15 ఎంపీటీసీలు వైయస్ఆర్‌సీపీకి చెందిన వారే. అక్కడ ఒకరు చనిపోతే ఉప ఎన్నిక జరిగింది. ఇక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశాడు.



చెడిపోయిన రాజకీయాలకు దిక్సూచిలా పని చేస్తూ, మార్గం చూపాడు.

మిగతా 2లో

ప్రజాభూమి

## పలాసలో ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాభూమి పలాస:
పలాస లోని రామకృష్ణాపురం సమీపంలో 60. 84 ఎకరాలు విస్తీర్ణంలో ఎం ఎస్ ఎం ఈ పార్కు నిర్మాణానికి గురువారం స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష శంకుస్థాపన చేశారు ఈ పార్కు నిర్మాణ పనులు ఏపీ ఐ సి కి ప్రభుత్వం అప్పగించిందన్నారు



రూ. 96 కోట్ల ప్రతిపాదనతో 76 ఎంఎస్ఎంఈ యూనిట్ల స్థాపించి 1500 మందికి ప్రత్యక్షంగా 500 మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తారని ఆమె తెలిపారు.

# హంద్రీనీవా సుజల స్రవంతి పూర్తికి సీఎం చంద్రబాబు సంకల్పం

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి శుక్రవారం అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అక్కడ పనులను పరిశీలించి... అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో వేగంగా పనులు చేపట్టినా... 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం ప్రాజెక్టుపై తీవ్ర నిర్లక్ష్యం చూపించింది. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నాశనం చేసినట్టుగానే HNSSను కూడా పక్కన పెట్టేసింది. కాలువ విస్తరణ, లైనింగ్‌కు సంబంధించి ఎలాంటి పనులు చేయలేదు. రాయలసీమ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు ఎంత ప్రయోజనమో తెలిసి కూడా పట్టించుకోలేదు. 2024లో HNSSకు పట్టిన గ్రహణం తొలిగిపోయింది. కూటమి విజయంతో ఈ ప్రాజెక్టు పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయి. దశాబ్దాల ఆకాంక్ష త్వరలోనే సాకారం కానుంది. కూటమి ప్రభుత్వం రాగానే HNSS మెయిన్ కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ లైనింగ్ - వెడల్పు పనులకు ముఖ్యమంత్రి పరిపాలనా అను మతులిచ్చి పట్టాలెక్కించారు. 2025 జూన్ నాటికి ఫేజ్-I పూర్తయ్యేలా ముఖ్యమంత్రి అధికారులకు ఇప్పటికే లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనిలో భాగంగా కొద్దినెలలుగా పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. 2014 – 2019 మధ్య కాలంలో :2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల పాటు హంద్రీనీవా ప్రాజెక్టు పనులు శరవేగంగా జరిగాయి. ప్రాజెక్టు సామర్థ్యానికి తగ్గట్టు కాలువలు లేకపోవడంతో డిజైన్‌లో మార్పు చేసి HNSS మెయిన్ కాలువను వెడల్పు చేయాలని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు. కాలువను వెడల్పు చేసే పనులు ఏప్రిల్ 2017లో చేపట్టారు. గొల్లపల్లి రిజర్వాయర్, మడకశిర బ్రాంచ్ కాలువ పనులు 2016-17లో పూర్తయ్యాయి. కియా పరిశ్రమలకు నాడు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచే నీరివ్వడం జరిగింది. చెర్లోపల్లి, మారాల రిజర్వాయర్లు 2018-19లో పూర్తయ్యాయి. 2019లో మొదటిసారిగా MBC, PBCకి నీరు విడుదల చేశారు.

ఈ 5 నెలల్లో పనుల్లో పురోగతి :HNSS మెయిన్ కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ లైనింగ్ పనులకు పరిపాలనా అనుమతులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంజూరు చేసింది. మొదట కాలువలకు లైనింగ్ లేకుండా నిర్మించడంతో గరిష్ఠ ప్రవాహం కేవలం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండేది. 3850 క్యూసెక్కుల సామర్థ్యం కలిగేలా... కాలువలను విస్తరించి, లైనింగ్ పనులు చేపట్టారు. 5 నెలల కాలంలో లక్ష్యం మేర పనులు జరిగాయి. వచ్చే నెలకల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం గా పెట్టుకున్నారు. ఫేజ్-II కాలువల (పుంగనూరు,కుప్పం బ్రాంచ్‌లు) పనులు వేగంగా జరుగుతున్నాయి. పాడెర, మడకశిర, కుప్పం వంటి ప్రాంతాలకు నీరు చేరేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు. మొత్తం రూ.3,873 కోట్లతో పనులు :హంద్రీనీవా ప్రాజెక్టులో ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఫేజ్-1 కింద రూ.696 కోట్లతోనూ, ఫేజ్-2 కింద రూ.1,256 కోట్లతో HNSS ప్రధాన కాలువ (Km 216 – Km 400), పుంగనూరు బ్రాంచ్ కాలువ (Km 0.00 – Km 75) పనులు చేపట్టారు. పుంగనూరు బ్రాంచ్ కాలువ (Km 75 – Km 207) పనులను రూ.480 కోట్లతో ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు. ఇప్పటివరకు 15 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. రూ.197 కోట్లతో కుప్పం బ్రాంచ్ కాలువ పనులు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించగా, ఇప్పటివరకు 40 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. ఫేజ్ 2 పూర్తయితే మెయిన్ కెనాల్ నుంచి 2,520 క్యూసెక్కులు, PBC నుంచి 840 క్యూసెక్కులు నీటి సరఫరాకు వీలవుతుంది. HNSS మెయిన్ కాలువకు సంబంధించి రూ.590 కోట్లతో 400 కి.మీ నుంచి 490 కి.మీ వరకు లైనింగ్ పనులకు, అలాగే రూ.291 కోట్లతో 490 కి.మీ నుంచి 554 కి.మీ వరకు లైనింగ్ పనులకు, నీవా కాలువకు సంబంధించి రూ.362 కోట్లతో 0 కి.మీ నుంచి 123 కి.మీ వరకు పనులు చేపట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

HNSS ప్రాజెక్టు లక్ష్యం :ప్రాజెక్టు పూర్తయితే Phase-I కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. Phase-II కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి త్రాగు నీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పనుల రేపు స్వయంగా పరిశీలించి ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్ధేశం చేయనున్నారు.

# ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు!

మొదటిపేజీ తరువాయి

ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. ₹5,000 కోట్లకు పైగా పెట్టుబడితో LG ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమేగాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ధాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో LG ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. LG ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, LG, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ నేను హృదయ పూర్వక స్వాగతం పలుకుతున్నాను. మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం!LG ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన -సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదు—ఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగా లను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు; మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. LG ముఖ్య విక్రేతలు అదనంగా ₹839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు




కలల సాకార క్షణం. LG సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వృద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది. వాణిజ్యానికి ఎపి గేట్లు తెరిచే ఉన్నాయ్!ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు ఆంధ్ర ఆశయాన్ని నెరవేర్చినప్పుడు మాయాజాలం జరుగుతుంది. LG సంస్థ, దాని భాగస్వాములు కలిసి భారతీయ గడ్డపై AI-ఆధారిత తయారీ, స్మార్ట్ ఉత్పత్తి ప్రక్రియలు, ఎనర్జీ ఎఫిషియంట్ విధానాలు, అత్యాధునిక సాంకేతికతలను తీసుకువస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఎపిని మార్చాలనే మా ఆశయా న్ని ఎల్ జి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము మేము ఎపి భవిష్యత్తును నిర్మిస్తు న్నాం, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నాం.

భూసేకరణ, నిర్మాణం నుండి పూర్తి స్థాయి ఉత్పత్తి వరకు - ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున మా నిరంతర మద్దతు అందిస్తాం. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నాం. ఎంతో నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు 94% మెజారిటీతో మ్యాండేడ్ ఇచ్చారు. ఉద్యోగాల కల్పనకు యువత మాపై ఉంచిన నమ్మకాన్ని నిల బెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. ఎయిర్ పోర్టుకు డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాంఎల్జి యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం, ఇక్కడ అనుబంధ యూనిట్లతోపాటు ఎల్జి సిటీ నిర్మించండి. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తాం.ఆంధ్రప్రదేశ్ వాణిజ్యా నికి తమ ద్వారాలను తెరిచే ఉంటుంది, సరికొత్త ఆవిష్కరణల కోసం, మార్పుకోసం ఆతృతగా ఎదురుచూస్తోంది. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే సమిష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని మనం కొనసాగిద్దాం. ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకున్న ఎల్ జి ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు. ఎల్ జి ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోంది. మనం కలసికట్టుగా యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, ఉత్పత్తులను సాధించడమేగాక అవకాశాలను నిర్మించుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారత్ లో కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పారిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో LG ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హో, LG ఎలక్ట్రానిక్స్ హోం సొల్యూషన్స్ సిఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సిఈఓ జే సంగ్ లీ, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి వైస్ చైర్మన్ అభిషిక్త్ కిషోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణా) చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్ కు గౌత శిరీష సంఘీభావం

ప్రజాభూమి పలాస:
పలాస కాశీబుగ్గలు గురువారం ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా పలాస ఎమ్మెల్యే గౌత శిరీష జీడి వ్యాపారులు టిడిపి నాయకులు ర్యాలీని చేపట్టారు.

భారతీయులపై జరిగిన దాడికి వ్యతిరేకంగా ప్రధాన మోడీ తీసుకున్న నిర్ణయానికి గర్వపడుతున్నామన్నారు ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ చేశారు

## ఆపరేషన్ సాగర్ నుతక్షణమే నిలిపివేయాలి



ప్రజాభూమి పలాస: ఆపరేషన్ సాగర్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న సైనిక చర్యలు వెంటనే ఆపాలని ప్రజాసంఘాల ఐక్య కార్యచరణ వేదిక డిమాండ్ చేసింది పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో గురువారం ఆపరేషన్ కాగర్ ఆదివాసీలపై యుద్ధానికి వ్యతిరేకంగా సందస్సు నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం తక్షణమే మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

# పేర్లు రాసుకొని పెట్టుకోండి.. ఎవ్వరినీ వదలం

మొదటిపేజీ తరువాయి

పెనుకొండలో ఎంత ప్రలోభపెట్టినా ఒక్కరూ వెళ్లలేదు. మడకశిర ఎస్సీ నియోజకవర్గం. అక్కడా 15 మంది మన పార్టీ వారే. అక్కడా కౌన్సిలర్లను లాగాలని విశ్వప్రయత్నం చేశాడు. అంత కన్నా దిగజారిన నాయకుడు ఎవరూ ఉండరు. అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీలో 29 వార్డుల్లో 24 మంది కౌన్సిలర్లు. కేవలం ముగ్గురు టీడీపీ. ఇంకొ కరు ఇండిపెండెంట్. అయినా అక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశారు.ఏ నాయకుడు అయినా ఆదర్శంగా ఉండాలి. మన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు విలువలు, విశ్వసనీయతతో పని చేస్తున్నారు. చంద్రబాబు సిగ్గుపడి తల దించుకునేలా మన వాళ్లు రాజకీయాల్లో ఉన్నారు.మనం అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వచ్చింది. రెండేళ్ల తర్వాత స్థానిక ఎన్నికలు జరిగాయి. కోవిడ్ వల్ల రాష్ట్రంలో ఎప్పుడూ చూడని పరిస్థితులు. ఆదాయాలు తగ్గాయి. ఖర్చులు పెరిగాయి. కానీ, ఏనాడూ సాకు చూపలేదు. ఎగరగొట్టే పని చేయలేదు. మాట తప్పలేదు. చిక్కటి చిరునవ్వుతో ఉన్నాం. మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటకు కట్టుబడ్డాం. పథకాలు అమలు చేశాం. బటన్ నొక్కాం. మాట తప్పకుండా పని చేశాం కాబట్టే, కోవిడ్‌లో అలా పని చేశాం కాబట్టే.. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెల్చాం. నాడు కేవలం రెండు మున్సిపాలిటీల్లోనే టీడీపీకి మెజారిటీ వచ్చింది. తాడిపత్రి మున్సిపాలిటీలో మన పార్టీ వారు 16 మంది గెలిస్తే, టీడీపీ నుంచి 18 మంది గెలిస్తే.. ఎవరినీ లాక్కోవాలని చూడలేదు. అప్పుడు నేను మన ఎమ్మెల్యేను నేను హౌజ్ అరెస్టు చేశాను. దాంతో తాడిపత్రి మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని టీడీపీ గెల్చింది. మనం ఆనాడు అలా రాజకీయం చేస్తే, అదే మాజీ ఎమ్మెల్యేను ఇప్పుడు తాడిపత్రిలోకి అడుగు పెట్టనీయడం లేదు. ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు.ఇవన్నీ చూశాక, నేను ఒకటే చెబుతున్నాను. కేవలం వైయస్సార్‌సీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాను. వారికి పూర్తి న్యాయం చేస్తాను. మిమ్మల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకొండి. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం. ఈరోజు నువ్వు (చంద్రబాబు, పోలీసులు) చేస్తున్న దుర్మార్గం. వారు ఈరోజు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం. అది మామూలుగా ఉండదు. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నా డంటే, ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటాడు. ఇంకోరోజు సినీ నటి కేసు. ఈరోజు ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేడు. టీడీపీ వారు ఎక్కడికి వెళ్ళినా.. ఏం జరుగుతుంది?. నా రూ.15 వేలు ఏమయ్యాయని పిల్లలు, మా రూ.26 వేలు ఏమయ్యాయని రైతులు, అవ్వలు వారి రూ.48 వేలు, యువత తమ రూ.36 వేలు ఏమయ్యాయని అడుగుతారు. ఎన్నికల ముందు మాట ఇచ్చి, మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి. ఈరోజు అన్ని వ్యవస్థలు నాశనం చేశారు. నాడు–నేడు లేదు. ఇంగ్లిష్ మీడియమ్ లేదు. పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు. గవర్నమెంటు బడులు రివర్స్‌లోకి వెళ్లాయి. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటుంబం బాగుపడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి. అందుకే ఫీజు చెల్లించాలి. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు



రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు రూ.700 కోట్లు, అలా ఏటా రూ.2800 కోట్లు, వసతి దీవెన కింద మరో రూ.1100 కోట్లు ఇవ్వాలి. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమ నిషి చంద్రబాబు గత ఏడాది రూ.3900 కోట్లకు బదులు రూ.700 కోట్లు మాత్రమే ఇచ్చాడు. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు. దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు రూ.300 కోట్లు కావాలి. రూపాయి ఇవ్వలేదు. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. రైతులకు ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో రూ.2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. మన ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం. ఇంకా మనం పెట్టుబడి సాయంగా రూ.13,500 ఇస్తే, రూ.26 వేలు ఇస్తానన్న చంద్రబాబు, వారినీ మోసం చేశాడు.ఇంక అవినీతి. విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం కోసం యూనిట్ విద్యుత్ కొనుగోలు కోసం సెకీతో రూ.2.49కి ఒప్పందం చేసుకుంటే, ఈరోజు రూ.4.60కి ఒప్పందం చేసుకున్నారు. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, ఊరూ పేరూ లేని ఉర్సా కంపెనీకి రూపాయికి రూ.3 వేల కోట్ల విలువైన భూమి. లులూ కంపెనీకి కూడా రూ.1500 కోట్ల విలువైన భూమి ఇచ్చారు.ఇక మద్యం. ఎక్కడ చూసినా అందుబాటు. ఊరూరా బెల్టుషాప్‌లు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. డోర్ డెలివరీ చేస్తున్నారు. ఉచిత ఇసుక పేరుకే. కానీ, ఎక్కువ ధరకు ఇస్తున్నారు. మనం వర్షాకాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని 80 లక్షల టన్నులు స్టాక్ పెడితే, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే ఎక్కడికక్కడ అమ్మేసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కంపెనీ నడపాలన్నా, ఎక్కడ ఏ మైనింగ్ చేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే.ఇంత పచ్చిగా అవినీతి చేస్తూ, దాన్ని గత మన ప్రభుత్వం మీదకు నెడుతూ, అదే పనిగా తప్పుడు ఆరోపణలు. విమర్శలు చేస్తున్నారు. ఇంకా వాటికి ఎల్లో మీడియా వంత పాడుతోంది. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నాయి. కొత్తగా బాండ్ల పేరుతో అవినీతి. ఏపీ ఎండీసీలో కొత్తగా బాండ్లు జారీ చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. అలా కోరు కున్న వారికి గనులన్నీ ఇచ్చుకునే తంతు చేస్తున్నారు. ఇలాంటి అవినీతి వ్యవహారం ఇప్పటి వరకు చూడలేదు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతాం` అని వైయస్ జగన్ మోహన్ రెడ్డి హెచ్చరించారు.

## మరణించిన హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

ప్రజాభూమి విశాఖపట్నం



అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన హెూంగార్డు అర్లబు నారాయణ, పాడేరు సబ్ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో, అతని భార్య అర్లబు పార్వతమ్మ కు అల్లూరి సీతారామరాజు మరియు అనకాపల్లి జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు స్వచ్ఛందంగా అందించిన ఒక రోజు డ్యూటీ అలవెన్స్ సహా ఇతర ఆర్థిక సహాయాన్ని కలిపి మొత్తం రూ.4,26,385/- నగదు చెక్కును అందజేశారు. ఈ చెక్కును అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ తన కార్యాలయంలో అర్లబు పార్వతమ్మ కు అధికారికంగా అందించారు. హెూంగార్డులు విధి నిర్వహణలో మృతి చెందిన లేదా పదవీ విరమణ పొందిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు హెూంగార్డులంతా తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందించే మంచి ఆచారం పాటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ తో పాటు ఏవో ఏ.రామ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ టి.రమేష్ పాల్గొన్నార

## శ్రీ పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో నర్సీపట్నం నియోజకవర్గం నుండి జనసేన పార్టీలో భారీగా చేరికలు





ప్రజా భూమి విశాఖపట్నం

పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సీపట్నం మండల వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, ఇన్నం రమణ, నర్సీపట్నం వైసీపీ సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, నాతవరం మండలం వైసీపీ మాజీ యూత్ అధ్యక్షులు పోలుపర్తి శ్రీనివాస్, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు బొగ్గు మోహన్, దుర్గా ప్రసాద్, అడ్డూరి రామారావు, దేవర సత్యనారాయణమూర్తి, మామిడి అరుణ తదితరులు నర్సీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో పంచకర్ల రమేష్ బాబును కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు అంకితభావంతో పని చేయాలన్నారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచడ హరినాథ్ అల్లాడ సురేష్, గొలగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోన నారాయణరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ యు సి డి అధికారులతో నగర మేయర్ సమీక్ష

ప్రజా భూమి విశాఖ పట్నం



విశాఖ నగరంలో అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు జీవీఎంసీ యూసీడీ విభాగం సకాలంలో అందించాలని, మహిళల ఆర్థిక పురోగతికి సహకరిస్తూ చిత్తశుద్ధితో అధికారులు విధులను నిర్వహించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) సత్యవేణి, ఇతర యు సి డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన ప్రజలకు ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వాటిని సక్రమంగా అర్హులైన ప్రజలకు అందించి ప్రభుత్వానికి జీవీఎంసీకి మంచి పేరుతో పాటు మంచి పాలన అందించేందుకు యు సి డి అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి సహకరించాలన్నారు. నగరంలో ఏ ఏ కేటగిరీలో ఎన్ని ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ఆరా తీశారు. నైట్ షెల్టర్లను రాత్రి 11 గంటల తర్వాత అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. నగరంలో ఉన్న 25 అన్నా క్యాంటీన్లను అధికారులు సందర్శించి భోజనం నాణ్యతను పరిశీలించాలని, నైట్ షెల్టర్ల తో పాటు అన్న క్యాంటీన్లను ఆకస్మికంగా తాను తనిఖీలు నిర్వహిస్తానని అధికారులకు మేయర్ తెలిపారు. అన్న క్యాంటీన్లో భోజనం చేసి భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలిస్తానన్నారు . నగరంలో నిర్మించిన టిడ్కో గృహాలలో అనర్హులు ఉన్నారని చాలాచోట్ల టిడ్కో గృహాలు ఖాళీగా ఉన్నాయని మొత్తం టిడ్కో గృహాల జాబితా వాటి వివరాలు అందించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ (యూసిడి)ని ఆదేశించారు. కొంతమంది ఆర్పీలపై ఫిర్యాదులు వస్తున్నాయని, ఎటువంటి ఫిర్యాదులు లేకుండా ప్రజలకు మంచి సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని యు సి డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు డి. లక్ష్మి, సూర్య కళ, డిపిఓలు హనుమంతు శంకర్, సురేష్, డిప్యూటీ తహసిల్దారు నాగలక్ష్మి , ఏపిడీలు ఇతర యు సి డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రెడ్ క్రాస్, తలస్సమియా దినోత్సవం సందర్బంగా మెగా రక్తదాన శిబిరం

ప్రజా భూమి విశాఖపట్నం



విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.

దీనికి ముఖ్య అతిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ బి ఎచ్ భవాని శంకర్ గారు విచ్చేశారు. కలెక్టర్ గారు తన ఉపన్యాసంలో యువతి యువకులను రక్తదానానికి ముందుకు రావాలని, రక్త దానమంటే ప్రాణదానమని, ముఖ్యంగా వేసవిలో రక్త నిల్వలు తగ్గటం వలన రోగులు చాలా ఇబ్బంది పడతారు. మన బాద్యతగా మన వంతు సహాయం మనం చేయాలి అని పిలుపునిచ్చారు. కలెక్టర్ మరియు డి ఆర్ ఓ రక్త దానమిచ్చి అందరిని ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ పి. రవికుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మి, జూనియర్ రెడ్ క్రాస్ యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ ఎం డి రెహంతుళ్ళ, జిల్లా కోఆర్డినేటర్ సంతోష్, హెూమ్ లెస్ షెల్టర్ మేనేజర్ మురళి పాల్గొన్నారు.




## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- వేసవి నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఈ ఏడాది ఇప్పటికే వివిధ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.. ఇదే విధంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ఇంటర్మీడియెట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి బెటర్‌మెంట్ రాసే విద్యార్థులతో కలుపుకొని మొత్తం 28,909 మంది విద్యార్థులకు 73 కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా 5,565 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 23 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిటింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరుగుతోందన్నారు. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతిదశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక చికిత్స కిట్లను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలను నో సెల్ ఫోన్ జోన్లుగా ప్రకటించినందున, అందుకు తగ్గట్లు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐఈవో) బి.ప్రభాకరరావు, డీఈవో యూవీ సుబ్బారావు, డీఈసీ సభ్యులు జి.ఝాన్సీ, ఎన్.వెంకట్‌రావు, టి.ఆర్యపతి, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, డీపీవో పి.లావణ్య కుమారితో పాటు విద్యుత్, వైద్య ఆరోగ్యం, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో వేగంగా జల్ జీవన్ మిషన్ పనులు- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కేంద్ర అధికారులకు వివరించారు. జలజీవన్ మిషన్ పథకం అమలు ప్రక్రియ, పథకం అమల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై గురువారం న్యూఢిల్లీ నుండి ప్రాజెక్టు అమలు జరుగుతున్న రాష్ట్రాలలోని జిల్లాల కలెక్టర్లతో కేంద్ర జల జీవన్ మిషన్ ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నగరంలోని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే జల జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రూ. 6,100 కోట్ల నిధులతో ఎన్‌టీఆర్ జిల్లాలోని 16 మండలాలు, కృష్ణాజిల్లాలోని 24 మండలాలు, ఏలూరు జిల్లాలోని పది మండలాలు మొత్తం 50 మండలాలను కలిపి వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి తాగునీరు అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారుఎన్‌టీఆర్ జిల్లాలో రెండు వేల కోట్ల రూపాయల నిధులతో 337 పనులు జరుగుతున్నాయని, ఇవి వచ్చే ఆగస్టు నాటికి పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పులిచింతల నుండి నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని గ్రామాలకు, ఇబ్రహీంపట్నం వద్ద వీటీపీఎస్ కూలింగ్ కెనాల్ నుండి మైలవరం, జి.కొండూరు, తిరువూరు, ఎ.కొండూరు మండలాలలోని వివిధ గ్రామాలతో పాటు గొల్లపూడి వద్ద నుండి ఏలూరు జిల్లాలోని 10 మండలాలు, కృష్ణాజిల్లాలోని 24 మండలాలు, ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు, విస్సన్నపేట, జి.కొండూరు మండలాల్లోని వివిధ గ్రామాలకు జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కు పురస్కారం అందజేత



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా గురువారం విజయవాడలోని రాజభవన్ దర్బార్ హాలులో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్సిఎస్) రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్లకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 రక్త దాన కేంద్రాలు నడుస్తున్నాయని అందులో ప్రతి సంవత్సరం 65 వేల రక్త యూనిట్లు పైగా సేకరించడం జరుగుతుందన్నారు

ఇందులో నుంచి అవసరం ఉన్న ప్రజలకు లక్షకు పైగా యూనిట్ల రక్తం ఇవ్వడం జరుగుతుందని, అందులో మూడవ వంతు యూనిట్లు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందే పేద రోగులకు ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ ద్వారా విశిష్ట సేవలు అందించిన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి బంగారు పతకము, పురస్కారం అందజేసి అభినందించారు.

గత ఏడాది బుడమేరు, కృష్ణానది వరదలలో జిల్లా ప్రజానీకాన్ని ఆదుకునే ప్రయత్నంలో బాలాజీ చేసిన కృషికి గుర్తింపుగా రెడ్ క్రాస్ ఈ అవార్డును ప్రకటించింది. కనీస రవాణా సదుపాయాలు సైతం అందుబాటులోకి రాని విపత్కర పరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాలను సందర్శించి బాధితులకు బాసటగా నిలిచారు కలెక్టర్ బాలాజీ. బుడమేరు వరద, ఎదురుమొండి దీవుల వరద ముంపు బాధితులకు అండగా వరదలు పూర్తయ్యే వరకు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ప్రజలను విపత్తు నుండి కాపాడి వారికి పెద్దయెత్తున ఆహార పదార్థాలను సరఫరా చేయించారు. అలాగే జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు విస్తృతంగా అందించుటకు నిరంతరం రెడ్ క్రాస్ జిల్లా కమిటి కి దిశానిర్దేశాలు చేస్తూ ముందుకు నడపడం విశేషం. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అందుకున్న ఈ అవార్డు, జిల్లాకే గర్వకారణం. రాష్ట్రవ్యాప్తంగా మానవతా సేవా కార్యక్రమాల బలోపేతానికి కృషిచేస్తున్న వారికి ఈ అవార్డు విశిష్ట గుర్తింపుగా నిలుస్తుంది..

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రథమ మహిళ శ్రీమతి సమీరా నజీర్, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం హరి జవహర్లాల్, ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ వై డి రామారావు, రెడ్ క్రాస్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ సీఈవో, ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, రాజభవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ జయహెూ... ఉగ్రవాదం అంతం.. మోడీజీ పంతం.

### ఆపరేషన్ సింధూర్ పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



ఉగ్రవాదాన్ని అంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ పంతమనిజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం స్థానిక రావులమ్మ నగర్ లోని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాక్ ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట చేసిన దాడులను స్వాగతించారు. ఆపరేషన్ సిందూర్ విజయంతో భారతదేశ సైనికుల సత్తా ప్రపంచానికి మరోసారి తెలిసిందని అన్నారు. టెర్రరిస్టు స్థావరాలపై మన దేశ సైనికులు చేసిన దాడి దృశ్యాలను ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం కోసం మోడీ అనుసరిస్తున్న విధానాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ దాడులతో ఉగ్రవాదులకు భారత్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసిందని అన్నారు. ఉగ్రవాదం ఏ స్థాయిలో ఉన్న అణచివేసేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని తెలిపారు. పహల్గాం కిరాతక దాడి దేశ ప్రజలను కలచివేసిందని, కిరాతక ఉగ్రవాదులను అణచివేసే దిశగా ప్రభుత్వం దాడులు నిర్వహించటం అభినందనీయమన్నారు. అమాయకులపై దాడి చేసిన ఉగ్రవాదులను, అంతమెందించేలా భారత్ చేసిన దాడులకు ప్రపంచ దేశాలన్నీ మద్దతు తెలపటం, దేశానికే గర్వకారణం అన్నారు. సాధారణ పౌరులకు హాని కలిగించకుండా దాడులు చేసి ముష్కరులకు సరైన సమాధానం ఇచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలపై ప్రజలకు హాని కలగకుండా ఖచ్చితమైన ప్రాంతాల్లో దాడులు చేయడం మన దేశ టెక్నాలజీ, శక్తి సామర్థ్యాలు ప్రపంచ దేశాలకు తెలిశాయని అన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశంలో అంతర్గత కలహాలు సృష్టించాలని ప్రయత్నించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను భారత ప్రజలు కుల మతాలకతీతంగా సమైక్యంగా ఆపరేషన్ సింధూరతో తిప్పి కొట్టారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీనుమణి బాబు, అన్నవరం రిటైర్డ్ పి ఆర్ ఓ తులా రాము, బోదిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, బందారు నాని పాల్గొన్నారు.

## అరుణోదయ 50 వసంతాల ముగింపు సభలను జయప్రదం చేయండి

ప్రజా భూమి జగ్గంపేట




అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య 50 వసంతాల ముగింపు సభల కరపత్రాలను జగ్గంపేట మండలం రంగవల్లి నగర్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ...భూమి బుక్తి ఈ దేశ విముక్తి కోసం సాగిన పోరాటాల్లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తన కలలతో ప్రజలను చైతన్య పరుస్తూ కీలక భూమిక పోషించిందని ఆయన తెలిపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉస్మానియా యూనివర్సిటీలో 1974లో కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ సారథ్యంలో పురుడు పోసుకొని 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2024 డిసెంబర్లో హైదరాబాదులో పెద్ద ఎత్తున సభలను నిర్వహించడం జరిగిందని,దాన్ని కొనసాగింపు ఈనెల 12వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ముగింపు సభ జరుపుకుంటుందని,ఈ సభను విప్లవ సానుభూతిపరులు, విద్యార్థి మేధావులు,కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మధ్యభారత్ అడుగుల్లో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న ఆదివాసుల హత్యలు కార్పొరేట్ కంపెనీలకు అడవుల్లోని ఖనిజ సంపదను దోచిపెట్టడానికే అని ఆయన విమర్శించారు. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, అలాగే చత్తీస్‌గఢ్ లోని కర్రె గుట్టలను చుట్టుముట్టిన వేలాది మంది సైన్యాన్ని వెనక్కి రప్పించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ ,ఎ ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పి డి ఎస్ యూ విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, డాన్ శీను తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి గృహ సారధుల నియామకం పూర్తి చేయాలి

## టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



తెలుగుదేశం పార్టీ గృహసారధుల నియామకం వెంటనే పూర్తి చేయాలని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్, రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బూసరాజు పల్లి క్యాంప్ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి 60 మంది ఓటర్లకు ఇద్దరు గృహసారథులను నియమించుకోవచ్చుని, వారిలో ఒకరు స్త్రీ, ఒకరు పురుషుడు అయి ఉండాలని తెలిపారు. గృహసారథులుగా నియమించబడేవారు తప్పనిసరిగా పార్టీ సభ్యత్వాన్ని పొందిన వారై ఉండాలని అన్నారు. వారు ఏ ఇతర పార్టీల నుండి వచ్చినవారై ఉండకూడదని, పూర్తిగా పార్టీకి చెందిన వ్యక్తులనే గృహ సారధులుగా నియమించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల నియామకంలో గృహసారథులకు తొలి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు పఠాన్ రసూల్ ఖాన్, మొడియం సింగరాజు, పసుమర్తి భీమేశ్వరరావు, బాడిస ముత్యాలరావు, చోడెం అర్జున్, చోడెం ప్రసాద్, పాయం అరుణ్ కుమార్, కప్పల నాగేశ్వరరావు ( జోష్), యూకేడి బాబు, కోమటి పద్మరాజు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం ఇరువురికి గాయాలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు కొండ రెడ్డి గిరిజనులకు గాయాలు అయిన సంఘటన చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తుమ్మిలేరు పంచాయతీ పరిధిలోని గొందూరూ గ్రామానికి చెందిన పొగల హరికృష్ణా రెడ్డి, కేచ్చేల కిరణ్ అనే ఇరువురు కొండ రెడ్డి గిరిజనులు మండల కేంద్రానికి వచ్చి తిరిగి ద్విచక్ర వాహనం పై ఇంటికి వెళుతుండగా, అటవీ ప్రాంతంలో ఒక చెప్తా వద్ద ఎదురుగా టాటా మ్యాజిక్ వాహనం ఢీ కొనటంతో టువిలర్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు కావటంతో, అటుగా వస్తున్న మరో వాహనం పై ఇరువురు రేఖపల్లి పిహెచ్సి లో చేర్పించారు. ఈ ప్రమాదంలో పొగల హరికృష్ణా రెడ్డి కి తలకు, ముక్కుకు, పై పెదవికి తీవ్ర గాయాలు అయ్యాయి, కేచ్చేల కిరణ్ కు స్వల్ప గాయాలు అయ్యాయి, దీంతో వైద్యులు ఇరువురికి ప్రథమ చికిత్స నిర్వహించి, తీవ్రగాయాలు అయిన పొగల హరికృష్ణా రెడ్డి నీ మెరుగైన వైద్యం నిమిత్తం కూనవరం మండలం కోతులగుట్ట ఆసుపత్రికి తరలించారు.

# బూరుగువాడ రోడ్డు కు తారు వెయ్యాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పెద్దమట్టపల్లి జంక్షన్ నుంచి బూరుగువాడ వరకు ఉన్నటువంటి రహదారి కి వెట్ మిక్స్ వేసి వదిలేసి సుమారు మూడు సంవత్సరాలు అయినా తారు రోడ్డు వేయకుండా వదిలేయడం జరిగిందని, ఈ రోడ్డును తక్షణమే తారు రోడ్డుగా నిర్మాణం చేసి బూరుగువాడతో సహా మరో అయిదు, ఆరు గ్రామాల ప్రజలకు రహదారి మార్గం కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పులి.సంతోష్ కుమార్, స్థానిక సర్పంచ్ వెట్టి. లక్ష్మి, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ లు ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంలో గ్రామస్తులు రహదారి మార్గం బాగాలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని, హాస్పిటల్ కి పెసెంట్స్ ను తీసుకువెళ్లాలన్నా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారి ముందు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక గిరిజన గ్రామానికి సగం రోడ్డు వేసి మానేసి మూడు సంవత్సరాలైనా తారు రోడ్డు వేయకుండా వదిలి వేయడం అనేది అధికారుల నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఆగిపోయిన ఈ రోడ్డును తక్షణమే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే గ్రామస్తులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి, కమ్మ చిచ్చు సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

## ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు





ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రతి రోజు బాటసారిలకు, వాహన శోధకులకు ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 54 రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈరోజు గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామానికి చెందిన నీలి అర్జునరావు 54వ రోజు గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని . ఎవరైనా వాళ్ళ పెళ్లిరోజు లేదా పుట్టినరోజు జరుపుకుంటే ఆరోజు మజ్జిగ పంపిణీ నిర్వహించాలనుకునేవారు వాసవి క్లబ్ వారిని సంప్రదించి ప్రజల దాహార్తిని తీర్చాలని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, , పొట్టి వీర్రాజు, మానేపల్లి రామానుజ, మాతం శెట్టి నారాయణ,నేతల శ్రీనివాస్ కుమార్ ఉద్దగిరి కామేష్, కాకి ఆనంద్, కాకి విజయ్ కుమార్ జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు,వాసవి , వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం - భారత సైనిక పరాక్రమానికి మరో గర్వకారణం

ప్రజా భూమి జగ్గంపేట



భారత సైన్యం తాజాగా విజయవంతంగా పూర్తి చేసిన ఆపరేషన్ సింధూర్ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తోట నరసింహం ఒక ప్రకటన విడుదల చేశారు.భారత సాయుధ దళాలు నిర్ణాయక స్థాయిలో జరిపిన ఈ ప్రత్యేక ఆపరేషన్, దేశ భద్రతా రంగంలో మరో ఘన విజయం గా నిలిచింది. భద్రతా సంస్థల కూలంకషమైన ప్రణాళిక, జవాన్ల ధైర్యసాహసాలు ఈ విజయానికి పునాది వేసాయి.ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో, దేశ సార్వభౌమతను లక్ష్యంగా చేసుకుని విఘాతం సృష్టించే శక్తులకు గట్టి హెచ్చరిక వెళ్లినట్లైంది. సుదీర్ఘంగా సన్నద్ధత, అత్యాధునిక సాంకేతిక పరికరాల వినియోగం, అత్యుత్తమ సమాచార నెట్వర్క్ కలిసొచ్చి ఈ విజయాన్ని సాధ్యంగా చేశాయి."జవాన్ల ధైర్యం, సాహసాలు దేశానికి గర్వకారణం," అని తోట నరసింహం వ్యాఖ్యానించారు.ఇంకా మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ స్పందిస్తూ %-% "హేయమైన పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిర్ణయాత్మక ప్రతిస్పందనగా భారత రక్షణ దళాలు ఆపరేషన్ సింధూర్ ప్రారంభించాయి.

# భక్త జన సందోహం మధ్య పూర్తయిన బండి కొలుపు మహోత్సవం!

## గ్రామ దేవతలకు సంతృప్తిగా శాస్త్ర యుక్తంగా మొక్కులు చెల్లించిన గ్రామస్తులు.

ప్రజాభూమి, వేలేరుపాడు





రుద్రం కోటలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం గురువారం బండి కొలుపు కార్యక్రమంతో పరిసమాప్తం అయింది. ఐదు సంవత్సరాలకి ఒకసారి నిర్వహించే ఈ మహోత్సవానికి గ్రామస్తులంతా విధిగా పాల్గొనటం ఆనివాయితీ, అదే స్ఫూర్తితో పోలవరం ప్రాజెక్టు పుణ్యమా అని తరచూ సంభవించే గోదావరి వరదలకు, గ్రామాన్ని వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లి జీవితం గడుపుతున్న మరి ఎంతోమంది గ్రామస్తులు, ఈ మహోత్సవ కార్యక్రమానికి హాజరై వారి వారి మొక్కలను చెల్లించుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో అనాది నుంచి 101 దేవతలు, వారికి ఒకే ఒక్క సోదరుడైన వనం పోతురాజు అనే పేర్లు పై పూనకాలు వస్తూ ఉంటాయి, ఈ విధంగా పూనకం పొందిన వారిని "గణాసారులు"గా పిలుస్తారు. వీరంతా అనునిత్యం జాతర జరిగే ఐదు రోజులు నియమనిష్ఠలతో ఉంటూ, తమ తమ కర్తవ్యాలను నిర్వహిస్తూ ఉంటారు. ఆఖరి రోజు "బండి కొలుపు" అనే కార్యక్రమంలో ప్రత్యేకంగా తయారు చేయించిన బండ్లపై కొర్లపాటి వెంకమ్మ, ముత్యాలమ్మ, మా లక్ష్మమ్మ, మద్ది రామమ్మ అనే పూనకాలు గల గణా సారులను ఎక్కించి, వారి వారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి, గ్రామ శివారులోని బండిలంకగా పిలవబడే స్థలానికి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు తో తరలించటంతో ,ఈ బండి కొలుపు కార్యక్రమం పూర్తి అవుతుంది. అదేవిధంగా గురువారం భక్తజన సందోహం మధ్య వైభవంగా ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పూర్తి చేయటంతో భక్తజనుల అంతా సంతృప్తి వ్యక్తం చేయటం జరిగింది. ఈ విధమైన జాతర మహోత్సవాలు మరల ఈ గ్రామంలో జరిగే అవకాశాలు అంతంత మాత్రమే గా చెప్పొచ్చు. అది ఎలానంటే పోలవరం ప్రాజెక్టు ముంపులో గల ఈ గ్రామానికి ప్రభుత్వపరంగా అందాల్సిన ప్యాకేజీలు గృహ నష్టపరిహారాలు 80% అందించడం జరిగింది మిగిలిన 20% జూన్ నెలలోగా అందించి సురక్షిత ప్రాంతాలకు తరలించనున్నట్లు ఏనాడో అధికార యంత్రాంగం ప్రకటించిన సంగతి విధితమే , అనుకున్నట్లు తరలింపులు జరిగితే? పునరావాస ప్రాంతమైన తాడువాయి పునరావాస కేంద్రంలో ఇదే గ్రామం ఏర్పడి, అక్కడ ఈ దేవాలయాలు కొలువు తీరితే! మరోసారి జాతర మహోత్సవాలను అక్కడే నిర్వహించుకోనున్నట్లు గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి..

**కొల్లేరు ప్రజల విషయంలో మానవతా దృక్పథంతో చూడాలి..**
**అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్..**
**సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..**



ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు

దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లు అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించిన దెందులూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉధ్యాన, ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, పిఆర్, ఆర్ అండ్ బి, విద్యుత్, రెవిన్యూ, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సుధీర్ఘ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గ అభివృద్ధిపై లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పందిస్తూ అందుకు సంబంధించిన పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపి ల్యాడ్స్ కు సంబంధించి 2014-19 చేపట్టిన పనులకు సంబంధించిన వివరాలు, 2019-24 సంబంధించిన పనులు వివరాలు పై సమీక్షిస్తూ పనులు చేపట్టి అసంపూర్తిగా మిగిలిన పనులను చేపట్టేందుకు ప్రతిపాధనలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొల్లేరు రైతులు విషయంలో మానవతా ధృక్పధంతో అటవీశాఖ అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఇబ్బంది పడే ఏచర్యలను చేపట్టవద్దని సూచించారు. కొల్లేరుకు సంబంధించి ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు.
దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో నియోజవర్గ అభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలకు తోడు మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. జనుము, జీలుగ విత్తనాలు సరఫరాను ఎక్కువ మొత్తంలో చేపట్టి సంబంధిత వివరాలు రైతు సేవాకేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహిం చేందుకు నియోజకవర్గం నాలుగు మండలాల్లో 5 వేల ఎకరాల చొప్పున డెమో ప్లాట్లు వేసేందుకు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ దిశగా ఒక మోడల్ గా ప్రకృతి వ్యవసాయాన్ని దెందులూరు నియోజకవర్గంలో తీసుకురావాలని సూచించారు. మత్స్యశాఖకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై విస్తృతంగా అవగాహన పరచాలన్నారు. కొత్త సొసైటీలు ఏర్పాటుచేసి ఎస్సీ, ఎస్టీలకు చెరువులు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటే వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. పెదవేగి మండలంలో దుగ్గిరాల, వంగూరు, దొండపాడు, పినకడిమి, జానంపేట, తదితర గ్రామాల్లో సుమారు 23 ఎకరాలు ఇరిగేషన్ స్థలం ఖాళీగా ఉందని, అందుకు సంబంధించి ఎన్ఓసి సంబంధిత శాఖ ఇస్తే సిసిఎల్ఎ కు ప్రతిపాధనలు పంపి ఇళ్ల స్థలాలకు అవసరమైన భూమిని సమకూర్చే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా అధికారులు దృష్టి పెట్టాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో మార్గంలేని స్మశానవాటికలకు స్థలం గుర్తించి జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. గుండుగొలను నుంచి ఏలూరు గోదావరి కాలువ చివరి వరకు కొంతమేర పూడికతీసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. చినుకులు పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ధాన్యం కాపాడుకునేందుకు అన్ని రైతు సేవాకేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు.
జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో 1800 హెక్టార్లలో ఉధ్యాన పంటల విస్తరణకు లక్ష్యం నిర్ధేశించడంజరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ పంట విస్తీరణకు రైతుల్లో అవగాహన కలిగించేందుకు వర్క షాప్ నిర్వహించాలని ఉధ్యాన, ఎపిఎంఐపి, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు జిల్లాలో చర్యలు తీసుకున్నామన్నారు. సమావేశంలో గౌ. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన వివిధ అంశాలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, సిపిఓ వాసుదేవరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. భీమేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, పశు సంవర్ధకశాఖ జెడి గోవిందరాజులు, ఎపిఎంఐపి పిడి రవికుమార్, జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి సత్యనారాయణ, డ్వామా పిడి కె.వి. సుబ్బారావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, డిఇఓ యం. వెంకటలక్ష్మమ్మ, పరిశ్రమలకేంద్రం జిల్లా మేనేజరు సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిసివో శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి, బి.సి. కార్పోరేషన్ ఇడి ఎన్. పుష్పలత, ఎస్సీ కార్పోరేషన్ ఇడి ఎం. ముక్కంటి, ఆర్ అండ్ బి , పంచాయితీ రాజ్, ఇరిగేషన్ అధికారులతోపాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహాశీల్దార్లు, యంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి, విఆర్.పురం.



రంపచోడవరం మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆవరణలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం కూటమి పార్టీల శ్రేణులతో కలిసి అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రంపచోడవరం లో శంకుస్థాపన చేసిన స్థానంలోనే మళ్లీ అన్న క్యాంటీన్ ని ఏర్పాటు చేయుటకు మన కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి రోజుల్లోనే 11 మండలాలతో కూడిన రంపచోడవరం అతిపెద్ద నియోజకవర్గమని, పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పేద ప్రజలకు పట్టెడు అన్నం అందించాలని లక్ష్యంతో అన్నా క్యాంటీన్ లను ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ కి గతంలో విన్నవించామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పేరు మీద ఐదు రూపాయలకే అన్నం పెట్టే ఈ పథకం ఎంతో గొప్పదని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ సింహాచలం మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ మన రంపచోడవరం కి రావడంతో ఎంతో మందిలా ఆనందంగా ఫీలయ్యే వారిలో నేను ఒకడినని అన్నారు. అదేవిధంగా జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత మాట్లాడుతూ రంపచోడవరం లో అన్న క్యాంటీన్ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పేద ప్రజలందరికీ కూడా ఈ అన్న క్యాంటీన్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసిసి డైరెక్టర్ గొర్లె సునీత, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ చర్పంచ్ వై నిరంజనీదేవి, చక్రవర్తి, మైనారిటీ నాయకులు %ాఖ% సుబాని, %ాఖ% ఇబ్రహీం, చోటు, పండా చెల్లన్న దొర, కారం సింహాచలం, మల్లిన రామకృష్ణ, కుంభం కొండబాబు, సిద్దా వెంకన్న, గల్లా సత్తిబాబు, గణపతి, సాదల సత్యవతి, పెద్ద కాపు, చక్రపాణి, అచ్చియమ్మ, సూర్య నారాయణ రాజు,రమణ, బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు రౌతు వీరబాబు, కారు లక్ష్మి, రంప చోడవరం మండలం జనసేన పార్టీ కన్వీనర్ కుర్ల రాజ శేఖరరెడ్డి, అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్, అప్పారావు, కె అబ్బులు, వలాల అబ్బులు, వీరబాబు, రంప చోడవరం మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణలపై వైసీపీ విమర్శలు అవాస్తవాలు

సామర్లకోట, మే 8, పల్లె జ్యోతి ప్రతినిధి:



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద మహిళల ఉపాధి కల్పనా పథకం కుట్టు శిక్షణపై విమర్శించే ఆరోపణలు వాస్తవాలు కాదని, విమర్శించే అర్హత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు లేదని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ అన్నారు. గురువారం సామర్లకోట పట్టణ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడారు. అవినీతి అక్రమాలకు చిరునామాగా నిలిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పార్టీ నేతలు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ కుట్టు శిక్షణ పై విమర్శలు చేయటం సిగ్గుచేటన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి, గోల్తి సత్యనారాయణ, పడాల వీరబాబు, బాడీతమాని త్రిమూర్తులు,మల్లిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నవీన్ కుమార్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట టౌన్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు గెద్దాడ సత్యవేణి కుమారుడు విద్యాసాగర్, చందన వివాహ వేడుక పరిణయ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ , కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై నూతన దంపతులు విద్యాసాగర్, చందన దంపతులను ఆశీర్వదించి దీవెనలు అందించారు.

## పుస్తక ఆవిష్కరణ మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోశ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో, పురుహూతికా కల్చరల్ అసోసియేషన్, కార్యక్రమంలో మన ఊరు మన బాధ్యత సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సూర్యారాయ విద్యానంద గ్రంథాలయం పీఠకాపుర కళావేదిక నందు ఆకొండి (ముద్దు)వెంకటలక్ష్మి రచించిన మూడు కవితా సంపుటాలు, వారి తల్లి కి అంకితం ఇచ్చి, ఆవిష్కరణ చేశారు.కవన సవ్వడులు, వ్యాసమంజరి, భావనా కుసుమాలు అనే పుస్తకాలు ఆవిష్కరణ సందర్భంగా అనేకమంది కవులు పాల్గొని సమీక్ష చేశారు.ఈ కార్యక్రమం నందు కెవివిఎస్ ప్రసాద్. సీసీఆర్టీ మాస్టర్ వెన్నపు చక్రధరరావు, కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్, తటవర్తి సుబ్బారావు,రేగళ్ల నీలకంఠ శర్మ, అకోండి శివరామకృష్ణ, మరియు ఆకొండి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి అరెస్టు అప్రజాస్వామికం



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక మని ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బుగత శివ అన్నారు.స్థానిక తహశీల్ధార్ కార్యాలయం ఎదుట సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి అరెస్టును ఖండిస్తూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వార్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్ధార్ కె.పుణ్యవతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాసినందుకు సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లి భయానక వాతావరణాన్ని సృష్టించి అరెస్టు చేశారన్నారు.పోలీసుల తీరుకు ఆయన కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారన్నారు.ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఆయన్ని పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తూ ఈ తరహాలో అరెస్టులు చేయడం సరికాదన్నారు.తక్షణమే ధనుంజయరెడ్డిని విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు సోర్నపూడి సోమేశ్వరరావు, ప్రగడ రామకృష్ణ,ప్రత్తి శ్రీనివాసరావు,బర్ల లోవరాజు, తుమ్మల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం తలసేమియా చిన్నారులను కాపాడుదాం



ప్రజాభూమి తుని

ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా తలసేమియా చిన్నారుల కొరకు మన తుని పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో తుని మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రోటరీ క్లబ్ మెంబెర్స్ మరియు పలువురు స్వచ్ఛంద సేవా యువకులు కలసి తలసేమియా చిన్నారులు, వాళ్ళ తల్లితండ్రులతో పాటు ర్యాలీ నిర్వహించడం జరిగింది.తదనంతరం తుని రోటరీ క్లబ్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించటం జరిగింది.దీనిలో భాగంగా " 80" మందికి పైగా రక్తదతలు రక్తదానం చేయడనికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా మమత మల్టీ స్పెషాలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పుష్పరమావాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనేక మంది పిల్లలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారు .ఒక తలసేమియా చిన్నారికి సంవత్సరానికి దాదాపు 18 మంది రక్తదాతలు అవసరం పడతారు వారికి నెలకి 1 నుండి 2సార్లు రక్తం మార్పిడి చేయాల్సి ఉంటుంది . దీనిలో భాగంగా మన తుని మమత హాస్పిటల్ నందు నెలకు 50 మందికి పైగా తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి ,మందులు వారికి కావాల్సిన వైద్యసదుపాయాలు ఉచితంగా చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మంగరాజు సెక్రెటరీ: వీర్రాజు , ట్రెజరర్:. కిషోర్ రెడ్డి మమత మల్టీ స్పెషాలిటీ డాక్టర్ పుష్పరామవాణి గారు మరియు మమత హాస్పిటల్ బృందం పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడులోని సి ఎల్ ఆర్ సి కార్యాలయం లో బిసి కార్పొరేషన్ ఈ డబ్ల్యూ ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ప్రారంభించిన శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత సాధనలో భాగంగా వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణా తరగతులను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందనీ మహిళలు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

ప్రజాభూమి గండేపల్లి.



మండల కేంద్రమైన గండేపల్లిలో వెలసిన అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి.ఐదు రోజుల కళ్యాణం మహోత్సవంలో భాగంగా స్వామివారికి ఉదయం సాయంత్రం పూజ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి సంవత్సరం స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ పసగాడ రామకృష్ణ తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని నందిపాటి రాంబాబు, అమ్మాజీ దంపతులు పీటలపై కూర్చుని జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గయ్య చెరువులో క్షుద్ర పూజలు పేరుతో 10 నెలల బాలిక మృతి

- బాధితులను పరామించిన మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో జగ్గయ్య చెరువులో జరిగిన సంఘటన తెలుసుకుని, అక్కడకి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సందర్శించారు, బాలిక తల్లిదండ్రులను పరామర్శించి ఏం జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు .అక్కడ చూసిన పరిసరాలు చూస్తే, క్షుద్ర పూజలు చేసినట్టుగా అనుమానంగా ఉందని. కానీ అక్కడ ఏం జరిగింది? ఎందుకు పది సంవత్సరాలు అభం శుభం తెలియని బాలికని బావిలో పడింది ఎవరు. బాలిక చనిపోవడానికి కారకులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని వర్మ అన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో మాట్లాడడం జరిగింది. ఈ విధంగా దర్యాప్తు చేసి పిఠాపురంలో ఇటువంటి పునరావృతం కాకుండా ఉండే విధంగా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు..పిఠాపురం టౌన్ జగ్గయ్య చెరువులో ఒక పది నెలల పాపని నూతిలో పడవేయడం జరిగింది ఆ పాప చనిపోవడం కూడా జరిగింది ఇది క్షుద్ర పూజలు చేసిన విధంగా అనుమానంగా అక్కడ పసుపు కుంకుమ నిమ్మకాయలు ఇవన్నీ చూస్తుంటే క్షుద్ర పూజలకు సంబంధించినట్టు అనుమానం కలుగుతుంది. పిఠాపురం పోలీసులు తక్షణమే స్పందించి దీని మీద ఎంక్వయిరీ చేసి ఇటువంటివి పిఠాపురంలో ఎప్పుడు జరగలేదు ఇటువంటి జరగకుండా సరైన చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కి తెలియజేయడం జరిగింది.అదేవిధంగా టౌన్ పోలీస్ స్టేషన్ కి సంబంధించిన జగ్గయ్య చెరువులో జరిగిన సంఘటనలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను కస్టడీలోకి తీసుకుని విచారణ చేస్తున్న పోలీసులు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ కు వెళ్ళారూ సమస్యకు పరిష్కారం లభించింది

ప్రజాభూమి తుని



సమస్య ఏదైనా ప్రజాదర్బార్ కు వెళ్తే సాల్వ్ చేస్తున్నారూ ప్రభుత్వ విఫ్ యనమల దివ్య.సమస్యనుబట్టి కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతున్న ప్రజా దర్బార్ పై ప్రజలకు గట్టి నమ్మకం ఏర్పడింది .తేటగుంట క్యాంప్ కార్యాలయం నుంచి ప్రజా దర్బార్ కు శుభారంబం పలికిన ఎమ్మెల్యే యనమల దివ్య ఆతర్వాత కోటనందూరు, డిపోలవరం,దానవాయిపేట గ్రామాల్లో నిర్వహించిన ప్రజా దర్బార్ సమస్యల పరిష్కార వేదికగా నిలిచింది.దీర్ఘకాలంగా నలుగుతున్న సమస్యలకు ప్రజా దర్బార్ లో పరిష్కారం మార్గం లభిస్తుండడంతో ఓ సారి వెళ్ళివద్దామంటూ ఇవాళ తుని గర్ల్స్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కు జనం కదిలి వచ్చింది.ఎమ్మెల్యే యనమల దివ్య ముందు ప్రజలు తమ సమస్యను లిఖితపూర్వకంగా తెలియపర్చుకున్నారు.ప్ర తి ఒక్కరి సమస్యను చాలా ఓపికగా తెలుసుకున్న ఎమ్మెల్యే చాలా వరకు అక్కడికక్కడే పరిష్కరించారు.ప్రధాన అర్జీలకు సైతం యనమల దివ్య సూచనలతో పరిష్కారమ య్యాయి.మిగతా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు జవాబుదారీతనంతో కూడినప్రజా దర్బార్ ఇలా పరిష్కార వేదికగా నిలవడం శుభ సూచికం. అంతకు ముందు భారత్ మాతకు జై కొట్టిన ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజా సమస్యల పరిష్కార మార్గం చూపించే బాధ్యతతో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే రెండు మార్లు నిర్వహించిన జాబ్ మేళా ద్వారా రెండు వేల మందికి ఉద్యోగ కల్పన చేసామని ఆగస్టు నెలలో మరో మెగా జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్ మున్సిపల్ చైర్ పర్సన్ నార్ల భువన సుందరి, మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ టౌన్ టీడీపీ కార్యదర్శి మల్ల గణేష్, తహాశీల్దార్ ప్రసాదరావు, కమీషనర్ వెంకట్రావు వైస్ చైర్మన్ ఆచంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తునిలో అభివృద్ధి పనులకు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య శంఖుస్థాపన

ప్రజాభూమి తుని



ఎమ్మెల్యే యనమల దివ్య సారధ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతున్న తుని పట్టణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం దండిగా నిధులు పారిస్తుంది.ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఎప్పటికప్పుడు ప్రజా అవసరాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి బాటలు పరుస్తున్నారు.శరవేగంగా విస్తరిస్తున్న పట్టణ రూపురేఖలు మార్చేందుకు తన వంతు కృషి చేస్తూ ఇప్పటికే తుని మున్సిపాల్టీకి 10కోట్లు రప్పించారు.ఆయా పనులు నిర్మాణ దశలో ఉన్నాయి.ఇవాళ 15వ ఆర్థిక సంఘం నిధులతో మరో మూడు సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేత యనమల రాజేష్, చైర్ పర్సన్ నార్ల భువన సుందరి, మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ లతో కలిసి శంఖుస్థాపన చేసారు.సాయి నగర్లో 18 లక్షలు,సామిల్లు ఏరియాలో 19 లక్షలు,సమితి ఆఫీస్ వీధిలో 22 లక్షలతో ఈరోడ్లు నిర్మిస్తున్నారు ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు , చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, మల్ల గణేష్ దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, కుక్కడపు బాలాజీ, చందక గురుమూర్తి, రామచంద్ర రాజు, ఆచంట సురేష్ పోలిశెట్టి రామలింగేశ్వర రావు, అద్దేపల్లి బాలాజీ, పృథ్వీ రాజ్,కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్దే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధి దిశ గా కృషి చేస్తున్న...ఎమ్మెల్యే సత్యప్రభ**

**పెద్దిపాలెం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం: ఎమ్మెల్యే సత్యప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో సుమారు 37.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మంచినీటి ట్యాంకుని ఎమ్మెల్యే సత్యప్రభ గురువారం ప్రారంభించారు.అనంతరం ప్రత్తిపాడులో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభించారు.ప్రత్తిపాడు ఏ.వో కార్యాలయంలో రైతులకు సుమారు 34 లక్షల రూపాయల వ్యయంతో సబ్సిడీతో కూడిన వ్యవసాయ పనిముట్లను ఆయా గ్రామాలకు చెందిన రైతులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, దానిలో భాగం గానే మహిళలకు కుట్టు శిక్షణ నిర్వహించి ఉచితంగా కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేయను న్నామని తెలిపారు .రైతులను అన్ని విధాల ఆదుకునే విధంగా సబ్సిడీలపై రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను అందజేశామని ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ బాబు,ఏవో గంగాధర్,కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),సింగిలిదేవి సత్తిరాజు,యాళ్ల జగదీష్,గొంతిన సురేష్,అమరాది వెంకటరావు, వెలుగుల నాని,ఇళ్ల అప్పారావు,లొండ లోవరాజు, యర్రాబత్తుల గోవిందు నాయుడు,దాకారపు కృష్ణ, గోపిశెట్టి శ్రీను,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామాలయంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట: పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండలం, ఎర్రవరం గ్రామంలో నూతనముగా నిర్మించిన రామాలయంలో శ్రీ గణపతి, శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని, స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేసత్య ప్రభ తో పాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ కి మదత్తుగా ఎన్నారై కల్లెపల్లి రాజేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**ర్యాలీ లో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, తుమ్మలపల్లి రమేష్**

ప్రజా భూమి జగ్గంపేట






జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో ఎన్నారై కళ్లేపల్లి రాజేష్ కుటుంబం ఆధ్వర్యం లో ఆపరేషన్ సింధూర్ కి మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కి మద్దతుగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. పహాల్గం ఉగ్రదాడి 26 మంది ప్రాణాలు కోల్పోవడం తో భారత త్రివిధ దళాలు పాకిస్తాన్ ఉగ్రస్థావరాలుల పై ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడి చేసి ఉగ్రవాదులను మట్టుపెట్టింది.. ఈ ఆపరేషన్ సింధూర్ కి నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వానికి, భారత రక్షణ వ్యవస్థ కి మద్దతు తెలుపుతూ భారీ భారత జెండా తో భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహాల్గం లో పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలకు ప్రాణాలు కోల్పోయిన భారత పౌరులకు నివాళులు అర్పిస్తూ, ఆపరేషన్ సింధూర్ కి మద్దతుగా కళ్లేపల్లి రాజేష్ కూటమి నాయకులతో ర్యాలీ నిర్వహించామని ఉగ్రవాదాన్ని తరిమి కొట్టడానికి భారత ప్రభుత్వం ఏ నిర్ణయం తేసుకున్న భారత ప్రజల మద్దత్తు ఉంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమానికి కళ్లేపల్లి రాజేష్ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, కాట్రావులపల్లి ప్రజలు భారీగా హాజరయ్యారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం

# ఉగ్రవాదుల స్థావరాల ధ్వంసం చేయడంలో భారత సైనికుల పాత్ర ప్రశంసనీయం

## కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కామన

ప్రజాభూమి అమలాపురం



పాక్ లో ఉగ్రవాద స్థావరాను ధ్వంసం చేయడంపై భారత్ సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రశంస నీయమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు అన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నా నని కామన తెలిపారు. దేశ భద్రత ను కాపాడే యోదులను చూసి గర్వంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా సోపియా ఖురేషి, వ్యోమికా సింగ్ లకు అభినందనలు తెలిపారు. పాకిస్థాన్ పై ఏ చర్య తీసుకొన్నా భారత ప్రభుత్వం నకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ను ఇస్తుందని తెలిపారు. ఈ చర్యతో పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఒక హెచ్చరిక అని తెలిపారు. దేశం కోసం అందరూ అండగా నిలబడి రక్షించు కోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ లో ప్రతీ ఒక్కరూ పూర్తి మద్దతు తెలియజేస్తున్నారన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు గుడ్ సీడ్ ఫౌండేషన్ సాయం

ప్రజాభూమి అమలాపురం




అంబేద్కర్ కోనసీమ జిల్లా ఠానేలంక శివారు బలుసుల్లంకలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో మిగిలిన చిన్నం ప్రసాదరావు కుటుంబానికి గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆర్థిక సహాయాన్ని అంద జేసింది. గురువారం అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మరియు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సాయం అందించారు. బాధిత కుటుంబాలకు వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు, దుస్తులతో పాటు ఆర్థిక సహయాన్ని అందజేశారు. సాయం అందించిన రమణారావుకు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినిపే శ్రీను నక్కా మణికంఠ నక్కా శివ నక్కా గోవింద్ చిన్నం శ్రీను జాన్ పందిరి సుబ్బరాజు నేలపూడి సుగంధ కుమార్ నేరేడుమిల్లి శ్రీను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గున్నేపల్లి లో ఎంపి గంటి హరీష్ మాధురి పర్యటన

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం సభ్యుడు గంటి హరీష్ మాధురి గున్నేపల్లి అగ్రహారం గ్రామంలో గురువారం పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగాగంటి హరీష్ మాధుర్ కి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామ చంద్రరావు (రాము) గ్రామ ప్రజలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. సదరు కార్యక్రమం లొ భాగంగా లోక్ సభ మాజీ స్పీకర్ స్వర్గీయ జి యం సి బాలయోగి హయాంలో ఆయన చేపట్టిన పనులను గున్నేపల్లి అగ్రహారం గ్రామంనకు వాటర్ ట్యాంక్, పంచాయతీ కార్యాలయం మరియు స్కూల్ బిల్డింగ్ నిర్మాణ వంటి అభివృద్ధి కార్యక్రమాలన తనయునికి వివరించారు. వెంటనే స్పందించ హరీష్ మాధురి తన తండ్రి స్వర్గీయ బాలయోగి వలే తాను గ్రామ అభివృద్ధికి పూర్తిగా సహకారిస్తానని తన తండ్రి బాటలోనే తాను పూర్తిగా సహకరి స్తానని గ్రామ ప్రజలుకు, మరియు కార్యకర్తలు కు హామీ ఇచ్చారు.

# హాసన్ బాధలో డ్రైనేజీలపై కవర్ స్లాబ్ నిర్మాణ పనులు

ప్రజాభూమి ,రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో పంచాయతీ 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు లక్ష రూపాయల విలువతో డ్రైనేజీలపై కవర్ స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈమేరకు గురువారం ఈసంర్భంగా సర్పంచ్ సతీష్ రావు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ పినిపే కృష్ణ వంశీ లు కవర్ స్లాబ్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామ స్వపరిపాలన, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న దేశ ప్రధాన మోడీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్లకు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ రావు కృతజ్ఞతలు తెలియజేసారు.

# జర్నలిస్టులపై చర్యలు అమానుషం

ప్రజాభూమి,రామచంద్రపురం.



ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ నిజాలను వెతికి తీస్తున్న జర్నలిస్టులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవటం అమానుషం అని ఏపీయుడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి, రామచంద్రపురం నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాటే భీమశంకరం, ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యాక్షులు,బోడపాటి ప్రసాద్లు అన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి కి నోటీసులు ఇవ్వకుండా ఇంటిపై పోలీసులు దాడి చేయటాన్ని నియోజకవర్గ ప్రెస్ క్లబ్ జర్నలిస్టు సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు. ఈమేరకు స్దానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో దేవరకొండ అఖిలకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఖండిస్తూ కొదిసేపు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా పరంగా ఎద్దైనా తప్పు జరిగితే న్యాయపరంగా ఎదుర్కొనాలని, అంతేకాని ఎటువంటి సమాచారం, నోటీసులు ఇవ్వకుండా ఇలా జర్నలిస్టుల ఇళ్లపై దాడులు చేయటం తగదని వారు అన్నారు. నియోజకవర్గ ప్రెస్ క్లబ్ కార్యదర్శి నరాల రాధాకృష్ణ, జర్నలిస్టులు బాషా, కొప్పిశెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# మార్గాని భరత్ ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మార్గాని భరత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ గురువారం ప్రారంభించారు. మజ్జిగ పంపిణీ చేసారు. వైసిపి 50 వార్డ్ ఇంచార్జ్ గుత్తుల మురళీధర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సిబ్బంది నాణ్యత తో మెరుగైన సేవలు అందించాలి: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ప్రభుత్వ ఉద్యోగులు నాణ్యతకు పెద్దపీట వే స్తూ నైపుణ్యతతో మెరుగైన సేవలు అందించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఉద్యోగు లకు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు గత రెండు నెలలుగా రెవెన్యూ సర్వే ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు సామర్థ్యాలను పెంపొందించే దిశగా నిర్వహిస్తున్న పరీక్షలు, క్విజ్ పోటిల లో గెలుపొందిన ఉద్యోగులకు లాప్టాప్ లు ప్రింటర్లు బహుమతులను ప్రధానం చేశారు. ఈ క్వి జ్జులలో ప్రథమ స్థానంలో మండపేట ద్వితీయ స్థానంలో రావులపాలెం తృతీయ స్థానంలో రాజోలు, నాలుగో స్థానంలో ఆత్రేయపురం ఐదో స్థానంలో అమలా పురం తాసిల్దార్ బృందాలు ఎంపిక కాబడ్డాయి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకొని ఆఫ్లైన్ ఆన్లైన్ వాట్సాప్ సేవలను విస్తృ తంగా చేపట్టి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల కు వెళ్ళనవసరం లేకుండా సుపరిపాలన అందించాలన్నారు. నిబద్ధతతో విధుల పట్ల అంకితభావం కలిగి ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగి ప్రభుత్వ యొక్క విశ్వసనీయత పెంచుతు ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకాన్ని ప్రజల లో పెంపొందించాలన్నారు..కేటాయించిన బాధ్య తలను సకాలంలో ఎటు వంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలన్నారు.గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వ ఉన్నతాధికారు ల నుండి వస్తున్న ఉత్త ర్వులు చట్టాలు వేను వెంటనే అమలు చేయా లని సూచించారు. పౌరస రఫరాల చట్టాలు భూ పరిపాలన సంబంధిత మరియు రీ సర్వే చట్టాలపై మరింత అవగాహన కలిగి ఉండాలన్నారు. 22 మండలాల పరిధిలో రెవెన్యూ సర్వే ఉద్యో గులు వెయ్యి మందితో విధుల పట్ల నైపుణ్యత సామర్థ్యాలను నాణ్యతా పరమైన సేవలను అం దించే దిశగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి నేతృత్వంలోని బృందం చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ప్రభు త్వ యంత్రాంగంలో తలమానికమైన రెవెన్యూ శాఖలో ఆధునిక సాంకేతి కతను జోడిస్తూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సుపరిపాలన వైపు ప్రభుత్వం దృష్టి సారిం చిందన్నారు. జాయింట్ కలెక్టర్ నిశాంతి మాట్లాడుతూ రెవెన్యూ పౌరసరఫరాలు సర్వే విభాగాలలో ఉద్యోగుల సమస్యలను ఎప్పటిక ప్పుడు పరిష్కరించే దిశగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఓపెన్ హౌస్, రెవెన్యూ కేర్ పేరిట ప్రతి నెల మొదటి శనివారం ఉద్యోగుల ఫిర్యాదులను స్వీకరిస్తూ పరిష్కారానికి వెంటనే చర్యలు గైకొంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి మార్గనిర్దేశంలో రెవెన్యూ సర్వే పౌర సరఫరాల విభా గాలలో ఉద్యోగులు నైపుణ్యతతో కూడిన నాణ్యమైన సేవలను సత్వరమే అందించే దిశగా ప్రతిభా పరీక్షలు మరియు క్విజ్జులు నిర్వహిస్తూ పనితీరు సంబంధిత ప్రోత్సాహాన్ని అందించ డం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా పరి ష్కరించగలగాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో రాజకుమారి ఆర్డీవో కె మాధవి ఏవో కాశీ విశ్వేశ్వర రావు తహ సిల్దారులు తేజేశ్వరరావు ముక్తేశ్వరరావు ప్రసాద్ రాజేశ్వరరావు అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణాలకు సమృద్ధిగా ఇసుక నిల్వలు : కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



వర్షాకాలంలో భవన నిర్మాణ రంగ కార్మికులు ఉపాధికి, నిర్మాణరంగం నిర్విఘ్నంగా కొనసాగేందుకు అవసరమైన ఇసుకను సమృద్ధిగా నిల్వలు చేయడం జరిగిందనిక అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. రెవెన్యూ భూగర్భ గనుల శాఖ అధికారులతో కలసి గురువారం కామనగరువు ఆమని ఆటోమొబైల్స్ సమీపంలోని ఇసుక స్టాక్ యార్డ్ ను , రావులపాలెం మండలం రావులపాడు కూరేటి వారి చెరువు వద్ద, ఇసుక స్టాక్ యార్డ్, జొన్నాడ జాతీయ రహదారి పక్కన ఉన్న ఇసుక స్టాక్ యార్డ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకా లంలో భవన నిర్మాణ రంగాన్ని మరియు కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఇసుకను నిల్వలు ఉంచాలని సూచించారు. స్టాక్ యార్డు నందు ప్రవేశ నిష్క్రమణ మార్గాలు స్పష్టంగా ఉండాల న్నారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయా లు ఉండకూడదన్నారు. వర్షపు నీరు నిలిచిపోకుం డా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించ డంతోపాటు పర్యావర ణానికి హాని కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక తరలింపులో వాహనాలపై రహదారి భద్రత దృష్ట్యా తార్పాలిన్ కప్పాలన్నారు. సీసీ కెమెరాలు నిఘాలో ఇసుక కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. వాహనాలకు తప్పని సరిగా జిపిఎస్ ట్రాకింగ్ విధానం ఉండాలన్నారు. ఇసుక ఆన్లైన్ బుకింగ్ రవాణా రికార్డుల నిర్వహణ అంశాలను అత్యంత పారదర్శకంగా చేపట్టా లన్నారు. ఖర్చు లు తగ్గిస్తూ సామర్థ్యాల ను పెంచాలని అధికారుల కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.మాధవి, పి.శ్రీకర్, జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్ వంశీధర్ రెడ్డి, తాసిల్దార్లు అశోక్ కుమార్, ముక్తేశ్వరరావు, సర్వేయర్ శివ తదిత రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం: రూ.93.79 లక్షలుతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాభూమి,రామచంద్రపురం.





కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలం లోనే ప్రజా సమస్యలు పరిష్కార దిశగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాస్ తండ్రి సత్యం పేర్కొన్నారు. ఈమేరకు గురువారంరామచంద్రపురం పట్టణంలో పలు వార్డుల అభివృద్ధి కోసం మంజూరైన అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి,సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీకాంత్, కూటమి నాయకులతో కలిసి పలు చోట్ల శంకుస్థాపనలు చేసారు. పట్టణంలో 20,17,18,11, 4,1వ వార్డులో రూ.93.79 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, త్రాగునీరు కోసం మంజూరైన అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేశారు. దీంతో ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించారని ఆయా వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మొదట 20 వార్డులో సుమారు రూ.20 లక్షలుతో చేపట్టిన రెండు పనులను, అలాగే 11 వ వార్డులో రూ.32.48 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి సత్యం ప్రారంభించారు. అనంతరం 18 వ వార్డులో రూ.12.3 లక్షలుతో పైప్ లైన్ పనులను, అలాగే 4 వ వార్డులో రూ.9.7 లక్షలుతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే 1వ వార్డ్ లో రూ.10.10 లక్షలుతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరైన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేస్తుంది అన్నారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ లు సునీల్, శివ,ఆయా వార్డుల కౌన్సిలర్లు, కూటమి నాయకులు గరికపాటి సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, గౌరీ శంకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ లాభాల కోసమే 4 లేబర్ కోడ్లు మోడీ తెచ్చారు

## కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ మే 20 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో టీచర్స్ హెూమ్ నందు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జిల్లా సదస్సును సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. వెంకటేశ్వరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వరులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఎ.ఐ.సి.సి.టి.యు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ మాట్లాడుతూ,

బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అవలంవరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి ఎరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు ఎల్ఐసి సత్యనారాయణ, కాళ్ళ నాగేశ్వరరావు, షేక్ పద్మ, నక్కెళ్ళ శ్రీను, రొంగుల ఈశ్వరరావు, మేడిశెట్టి వెంకటరమణ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, వేణి, వెంకటలక్ష్మీ , ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి గుబ్బల ఆదినారాయణమూర్తి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాగుల రఘువులు, గరగ దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ పై రెచ్చిపోయిన దొంగ

ప్రజా భూమి తొండూరు



తొండూరు మండలం మదూరు సచివాలయం లో గురువారం ఏ. ఎన్.ఏం గా పనిచేయుచున్న దీవెనమ్మ ఉదయం పులివెందుల లోని తన ఇంటి నుండి విధులకు పులివెందుల సింహాద్రిపురం మెయిన్ రోడ్డు నుండి దొండ్ల వాగు ఎదురుగా ఉన్న మదూ రు రోడ్డు మీదుగా స్కూటి మీద వస్తుండగా వెనుక నుండి గుర్తు తెలియని యువకుడు వెనుక నుండి వేగంగా స్కూటీ మీద వచ్చి బండిని డీ కొట్టీ, కత్తి తో బెదిరించి మెడలో ఉన్న బంగారు గొలుసును ఇవ్వమని బెదించాడు. ఆమె దుండగుడితో టీ చొక్కా పట్టుకుని పెనుగులాడగా,టీ షర్ట్ చిరిగిపోయిన దానిని వదిలేసి రెండు తులాల బంగారు చైన్ మెడ నుండి లాగుకొని మెయిన్ రోడ్డువైపు వెళ్ళినాడు. తర్వాత బాధితురాలు వైద్యాధికారి గారితో కలిసి తొ %శీ%దూరు పోలీసు స్టేషన్ కి వెళ్లి పిర్యాదు చేసారు.

## మైనార్టీ యువతీ యువకుల ఆర్థిక చేయూత కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ



ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని గ్రామాల్లో నివసిస్తున్న మైనార్టీ యువతీ యువకులు ఆర్థిక చేయూత కోసం మైనార్టీ కార్పొరేషన్ కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో ముకుందారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 8 యూనిట్లు మాత్రమే మంజూరు కావడం జరుగుతుందని అన్నారు. మంజూరు కాబోయే రుణాలకు 50 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. వీటిలో మూడు దశలుగా రుణాలను మంజూరు చేస్తూ ఒక దశఒక లక్ష , రెండవ దశ మూడు లక్షలు. మూడవ దశ ఐదు లక్షల వరకు రుణాలు మంజూరు అయితాయన్నారు. ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు,

## పారిశుద్ధ్య నిర్వహణపై డిఎల్పిఓ తిమ్మక్క ఆకస్మిక తనిఖీ

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక మేజర్ పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణపై గురువారం డిఎల్పిఓ తిమ్మక్క ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా కొన్ని విధుల్లో పర్యటిస్తూ నివాస కుటుంబాల వ్యక్తులను పారిశుద్ధ్య కార్మికులు రోజు మీ వీధి ప్రాంతాల్లోనికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. రహదారులలో బస్టాండ్ ప్రాంతాలలో దుకాణదారులు ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేస్తూ అపరిశుభ్రంగా చేయకుండా వారికి అవగాహన కల్పించాలని పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసింహులు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఆమె పారి శుద్య కార్మికుల్లో నిర్దేశించి మాట్లాడుతూ ప్రతి వీధికి క్రమం తప్పకుండా వెళ్లాలని, సేకరించిన చెత్తను తడి పొడి చెత్తలను వేరు చేస్తూ ఎస్ డ బ్ల్యూ పి సి సెంటర్ కు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్ర తదితరులు ఉన్నారు.

## పాకిస్థాన్ ఉగ్రదాడికి ధీటైన జవాబు చెప్పిన భారత్

### - జనసేన పార్టీ నాయకుడు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

పాకిస్థాన్ ఉగ్రదాడికి భారత్ ధీటైన జవాబు చెప్పిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకుడు, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత దేశ సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నించి పెహల్గాం లో 26 మంది సామాన్యులను బలిగొంటూ చేసిన ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ చూశారని చెప్పారు. ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ భారత దేశం ఎదురు చూసిందని చెప్పారు. చివరి ఉగ్రవాదిని అంతం చేసే వరకు ఆపరేషన్ సింధూర్ ఆగకూగదని తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. దేశం పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా పరిగణించాలని కోరారు. పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి సరైన సమాధానం చెప్పిందని హర్షం వ్యక్తం చేశారు.

## వేముల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో -ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ ఉద్యోగ అవకాశాలు

ప్రజాభూమి, వేముల




వేముల మండల మహిళా సమాఖ్య కార్యాలయం (వెలుగు ఆఫీస్) నందునేడు 9.5.2025 తేదీన జాబ్ మేళా ఉద్యోగాల ఎంపిక కార్యక్రమం జరుగుతుందిమన, మండలంలో మహిళా అభ్యర్థులకు మాత్రమేఅర్హతలు18 సంవత్సరాల వయసు పైబడి 38 సంవత్సరాల వయస్సు లోపు ఉన్నటువంటి వారికి ఉపాధి మార్గంవిద్యా అర్హత,కనీసం 5 తరగతి ,మరియు పదవ తరగతి, పాస్ , ఫైల్ మన మండలంలో ఉన్న మహిళలకు ఉపాధి ఇచ్చే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాంసమాచారం కోసం సంప్రదించండిఅసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెలుగు డి ఆర్ డి ఏ వేముల మండలం

## ఆపరేషన్ సింధూర కు మద్దతుగా ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని నల్లపరెడ్డి పల్లె గ్రామంలో శ్రీరామ భజన సంఘం వారు రాముల స్వామి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాలను పట్టుకొనిజాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర విజయవంతం కావడం చాలా గర్వంగా ఉందన్నారు. తెహల్గాం కిరాతక దాడికి భారత్ ప్రతీకార చర్య చేపట్టిందన్నారు. అమాయకులపై దాడి చేసిన ఉగ్రవాదులను అంతమొందించేలా భారతదేశంలో దాడులకు ప్రపంచ దేశాలన్నీ మద్దతు పలికాయి అన్నారు. భారత జవానులు యుద్ధంలో సురక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వాళ్ళు తెలిపారు.

## ప్రవేట్ ఆసుపత్రులలో యుద్ధ సమయములో ప్రజల సివిల్ డిఫెన్స్ సిద్ధత

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు

ప్రజాభూమి, కడప సిటీ:



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా రి డాక్టర్.కె.నాగరాజు గురువారం జిల్లాలోని ప్రైవేట్ ఆస్పట ల్స్ డాక్టర్లకు జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా ఆయన మాట్లా డుతూ ప్రవేట్ ఆసుపత్రులలో అవసరమైన మందులు, వైద్య వైద్య సామాగ్రిని స్టాక్ పెట్టాలని అత్యవసర ట్రామా కేర్ కోసం ప్రత్యేక వార్డు,స్పెషలిస్ట్ డాక్టర్స్,సిబ్బంది అందుబాటులో ఉం డాలని, హాస్పిటల్స్ సిబ్బంది తో మాక్ డ్రిల్స్ నిర్వహించాల ని,ఫైర్ ఎక్సటింగుషర్స్, వాటర్ గన్ల ఉపయోగంపై, సి పి ఆర్ పై శిక్షణ ఇవ్వాలని,ఫైర్ ఎ క్స్ టింగుషర్స్ విషయంలో గ్యాస్ రీఫిల్ చేయాలని,ఫుల్ ఆక్సిజ న్ సిలిండర్స్ ఉండాలని, అత్య వసర లంచ్,నీళ్లు కోసం అత్య వసర నిష్క్రమణ మార్గాలు, మెట్లు ఉపయోగించడానికి స్పష్టమైన సూచక సైన్ బోర్డ్స్ ఉంచాలని,ప్రజలలో అవగాహ న కల్పించాలని ప్రవేట్ ఆసుప త్రులకు సంబంధించిన డాక్టర్స్ కు సూచనలు సలహాలు డాక్టర్ కె నాగరాజు ఇచ్చి నారు.ఈ కార్యక్రమములో డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్, డి ఐ ఓ డాక్టర్ రవి,డి ఎల్ ఎ టి ఓ డా క్టర్ రమేష్, ఆర్ బి ఎస్ కే రమ ణమ్మ, డి ఈ యం ఓరమేష్ రెడ్డి, ఎస్ కాజా, ఏపీడి మొలో జస్ట్ కుమారి,హెచ్ ఈ కాలేశ్వ ర్ ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు పాల్గొన్నారు.

## ట్యాంకర్ లతో తాగునీరు సరఫరా- సమస్య పరిష్కారానికి చర్యలు

### - సర్పంచ్ చొరవతో కాలనీ వాసులు హర్షం

ప్రజాభూమి, వేంపల్లె




తాగునీటి కోసం మహిళలు ధర్నా చేసిన విషయంపై సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు స్పందించి ఆ ప్రాంతంలో గురువారం ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయించారు. వేసవి కాలం కావడంతో బోర్లలో నీరు అడుగంటి పోయి రాజీవ్ నగర్ కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. దీంతో ఆ ప్రాంత మహిళలు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ ఆ ప్రాంతంలో తాత్కాలికంగా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే సమస్య పరిష్కారానికి బోర్ లలో మరికొన్ని పైపులను దింపి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. సర్పంచ్ చొరవ పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన యూత్ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు గజ్జల ఆది నారాయణరెడ్డి, సుంకుర రవి కుమార్, చెన్నూరు కార్తీక్ లు గురువారం తాడేపల్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి యూత్ నాయకులను ఆప్యాయంగా పలకరించి పులివెందుల పరిస్థితులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్య పడవద్దని పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఎంపీ అవినాష్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రేమ్ రెడ్డి, అరుణ్, కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి జీతాలు చెల్లించాలి

### - జిల్లా ఇంచార్జీ మంత్రి సవిత ను కోరిన జయచంద్రారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి జీతాలు చెల్లించాలని జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత ను టిడిపి నాయకుడు సింగారెడ్డి జయచంద్రారెడ్డి కోరారు. గురువారం విజయవాడలోని ఏపి సచివాలయంలో కడప జిల్లా ఇంచార్జీ మంత్రి సవిత ను ఆయన కలిసి శాలువతో సత్కరించారు. వేంపల్లె గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు 5 నెలలు గడుస్తున్నా జీతాలు చెల్లించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లడించారు. జీతాలు రాకపోవడంతో గృహ అవసరాల ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు వంటి అవసరాలు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులు జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జయచంద్రా రెడ్డి తెలిపారు. అలాగే రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి వేంపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్ఓ వాటర్ ప్లాంట్ ని కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు. ఆయన వెంట టిడిపి యువ నాయకుడు జయశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ అద్దె గదుల బహిరంగ వేలం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి ఖాళీగా ఉన్న గదులకు మున్సిపల్ కమిషనర్ రాముడు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి సంబంధించి దాదాపు 90 గదులకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ముగ్గురు మాత్రమే గదులను దక్కించుకున్నారు. మిగతా గదులకు వేలం పాట కు ఎవరు రాకపోవ డంతో మరొకసారి వేలం నిర్వహిస్తానని కమిషనర్ తెలిపారు. మున్సిపల్ గదులలో మాంసపు దుకా ణాలు, హోటల్స్, పేలుడు దుకాణం, మద్యం, గోడౌన్ వంటివి ఏర్పాటు చేయకూడదని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈతకు వెళ్లి బీటెక్ విద్యార్థి మృతి

ప్రజాభూమి, పులివెందుల

ఈత సరదా ఒక తల్లి కి కడుపుకోత మిగిల్చింది. వృద్ధాప్యంలో తమకు తోడుగా ఉంటాడు అనుకు న్న తల్లిదండ్రుల ఒక్కగానొక్క కొడుకు స్నేహితుల తో కలిసి ఈతకు వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా మారింది. పెద్దరంగాపురం గ్రామానికి చెందిన నాదెండ్ల చిన్న ఇమాములు , మస్తానమ్మ దంపతులకు కుమారుడు నాదెండ్ల అన్వర్ (20) చిత్తూరు జిల్లాలోని పుత్తూరు ఇంజనీరింగ్ కాలేజీ లో రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అయితే సొంత పని నిమిత్తం గ్రామానికి వచ్చిన అన్వర్ స్నేహితులతో కలిసి రాయలాపురం గ్రామ సమీపం లో ఉన్న కుంట వద్దకు ఈతకు వెళ్లి నీట మునగ డంతో అక్కడే ఉన్న స్థానికులు నీట మునిగిన అన్వర్ ను బయటకు తీసి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు అన్వర్ ను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడం హర్షణీయం

### వైయస్సార్సీపీ రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓతూరు రసూల్

ప్రజాభూమి,పులివెందుల



పహల్గాం ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం నిర్వహించిన సిందూర్ ఆపరేషన్ ద్వారా పాకిస్తాన్ లో తలదాచుకుంటున్న స్థావరాలను ధ్వంసం చేయడం హర్షణీయమనివైయస్సార్సీపి రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ అన్నారు.గురువారంఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ద్వారా దాదాపు 90 మంది ఉగ్ర వాదులను హతమార్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ పౌరులకు నష్టం కలగ కుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాలనే లక్ష్యం గా చేసుకొని దాడి చేయడంలో భారత దేశ ఆర్మీ ఎంతో నైపుణ్యత ప్రదర్శించిందని అన్నారు. భారత్ దేశం అనవసరంగా ఏ దేశంపై కూడా దాడి చేయదని ఒకవేళ ఎవ రైనా భారతదేశంపై దాడికి ప్రయత్నం చేస్తేతగిన గుణపాఠం చెబుతుందని తెలిపారు. రాబోయే భావితరాలకు ఆదర్శప్రాయంగా భారతదేశం నిలుస్తోందని అన్నారు.

## మండల పంచాయతీ గ్రామ స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### తాహసిల్దార్ వరద కిషోర్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి ముద్దనూరు



ప్రస్తుతం ప్రస్తుతం దేశంలో జరుగుతున్న యుద్ధ పరిణామాల దృష్ట్యా ప్రజలు ఆందోళన పడకుండా అవగాహన పరిచేందుకు మండల, పంచాయితీ, గ్రామ, సాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాను సారం ఎమ్మార్వో ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న రెవిన్యూ, పోలీస్, ఆరోగ్య, పంచాయతీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా, అలాగే సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ మెసేజ్ పై అవగాహన కల్పిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముకుందా రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసులు, హౌసింగ్ పంచాయతీరాజ్ రెవిన్యూ తదితర అధికార యంత్రాంగం ఉన్నారు.

## బైకును ఢీకొన్న కంటైనర్

ప్రజాభూమి , పెండ్లిమర్రి



పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది బైక్ ను ఢీకొన్న కంటైనర్ముగ్గురు మృతి.ఇద్దరూ ఘటనా స్థలంలో చనిపోగా, మరొకరు వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.మృతులు వేంపల్లి శ్రీరామ్ నగర్ గుట్టకు చెందిన బాలయ్య, రాజీవ్ నగర్ కాలనీకి చెందిన మల్లికార్జున, మదనపల్లికి చెందిన మల్లికార్జున గా గుర్తింపు.ఘటనా స్థలం వద్దకు స్థానికుల సమాచారంతో చేరుకున్న పోలీసులు.ప్రమాదాన్నికి గల కారణాలపై ఆరా తీస్తున్న పోలీసులు.ముగ్గురి మృతితో వారి కుటుంబాలలో అలుముకున్న తీవ్ర విషాదఛాయలు.

## ఆపరేషన్ సింధూర్ లో భారత సైనికులు క్షేమంగా ఉండాలని కొండ గంగమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా

ప్రజాభూమి, పెండ్లిమర్రి



జమ్మూ కాశ్మీర్ లో పహల్గామ్ దాడి జరిగిన సరిగ్గా 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. మే 7 న తెల్లవారు జామున ప్రాంతంలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానంగా జరిగిన ఆపరేషన్ సిందూర్ మన దేశ శక్తి సామర్థ్యాలను, మన సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. భారత సైన్యం మెరుపు దాడులు నిర్వహించి ఉగ్రవాదుల అంతమే భారత లక్ష్యమని తెలియజేసిందని. ఈ ఆపరేషన్ సింధూర్ లో భారత సైనికులు క్షేమంగా ఉండాలని, మరింత శక్తి సామర్థ్యాలు పొందాలని పెండ్లిమర్రి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్.మహబూబ్ బాషా, ఆయన కుమార్తె అర్ఫామహియా, నేతృతంలో నంది మండలం కొండ గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ కొండ గంగమ్మ తల్లి ఆశీస్సులు భారత సైనికులకు ఎల్లవేళలా ఉండాలని, మరింత శక్తి సామర్థ్యాలు, చేకూర్చాలని ప్రత్యేక పూజలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో శివ, నాగేంద్ర, రాజు, గంగాధర్, పాల్గొన్నారు.

ప్రజాభూమి


## ఏలుమలైరెడ్డి భౌతిక కాయానికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు




ప్రజాభూమి, తిరుచానూరు

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామచంద్రా రెడ్డి తండ్రి ఏలుమలై రెడ్డి భౌతిక కాయానికి చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఏలుమలై రెడ్డి బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు కూడా రామచంద్రారెడ్డి ఇంటికి చేరుకుని నివాళులు అర్పించారు. ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ ఏలుమలై రెడ్డి పార్థివ దేహానికి ఘన నివాళి అర్పించారు.అనంతరం రామచంద్రా రెడ్డితో పాటు ఎంపీటీసీ నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరినీ పరామర్శించి ధైర్యం చెప్పారు. విషాదంలో మునిగిన రామచంద్రా రెడ్డి కుటుంబానికి చెవిరెడ్డి కుటుంబీకులు అండగా నిలబడ్డారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం హర్షించదగ్గ విషయం
### బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు జనుమాలనాగయ్

ప్రజాభూమి,మార్కాపురం,



మార్కాపురం ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం హర్షించదగ్గ విషయమని బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు జనుమాల నాగయ్య గురువారం న ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ఈ సందర్భంగా బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు జనుమాల నాగయ్య మాట్లాడుతూ పహల్గాంలో అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులపై సైనికులు విజయవంతంగా దాడులు నిర్వహించి వారికి సరైన బుద్ధి చెప్పడం అభినందనీయమన్నారు.భారతీయుడిగా ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి గర్వించాల్సిన సమయమిదన్నారు.ఏ సంస్థ అయినా ఉగ్రవాదాన్ని పెంచి పోషించి అమాయకుల జోలికి వస్తే ఇదే రకంగా బుద్ధి చెప్పాలన్నారు.భారతీయులుగా ఎటువంటి సహకారాన్ని అందించేందుకు ప్రతి పౌరుడూ సిద్ధంగా ఉండాలన్నారు.దేశం కోసం పోరాడుతున్న ఇండియన్ ఆర్మీ సైన్యానికి అన్ని రకాలుగా తోడుగా అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.భవిష్యత్ లో భారత దేశం ప్రపంచంలోనే ఈ ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించేలా ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకోవాలని నాగయ్య సూచించారు.

## జడ్పీ సీఈఓ చిరంజీవిని కలిసిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నందు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఇంకా కొన్ని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని పంచాయతీరాజ్ నిధులతో ఇంకా రోడ్లు గ్రామాలలో వేసి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని జడ్పీ సీఈఓ కి విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ, మధ్యల లక్ష్మి, ఏఎంసి డైరెక్టర్ చాతరాజు పల్లి ప్రవీణ్ సతీష్ లు పాల్గొన్నారు

## రజక సంస్థ చైర్మన్ సావిత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



ప్రజాభూమి,మార్కాపురం,

మార్కాపురం బిజెపి రాష్ట్ర కార్యదర్శి,రజక సంస్థ రాష్ట్ర చైర్మన్ సావిత్రి గురువారం న మార్కాపురం వచ్చిన సందర్భంగా బిజెపి నాయకులు మర్యాదపూర్వకం గా కలిసి దుశ్యాలువులతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడుఅధ్యక్షుడు బొంతల కృష్ణ, జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసణాల సరోజినీ,నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు,మద్దెల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

## ఆరాధన రథ ఉత్సవాల ఏ ర్పాట్లను పరిశీలించిన మండల నాయకులు, ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332వ ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఈరోజు జరుగుతున్నటువంటి రథోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ ఫిట్ పర్సన్ శంకర బాలాజీ తో కలిసి పరిశీలిస్తున్న టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులుఈ కార్యక్రమంలో కానాల మల్లికార్జున రెడ్డి యత్తపు ఈశ్వర్ రెడ్డి ఎల్లటూరు సాంబశివరెడ్డి పూజ శివా యాదవ్ సుధాకర్ నాగయ్య గంగరాజు పుటాలశివాయాదవ్ గంగన్న రామాంజనేయులు మధు నాగేంద్ర శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది

## బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలు సందర్బంగా దర్శనం చేసి వస్తున్నా టీ డి పి మండల నాయకులు



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

ఆరాధన పర్వదినం సందర్భముగా బ్రహ్మంగారి దర్శనం ముగించుకుని బయటికి వస్తున్న టిడిపి మండలనాయకులు ముడమల పోల్ రెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి, విలేఖరి రామయ్య, నరసింహారెడ్డి, ఎస్ ఆర్ సుబ్బారెడ్డి, గురయ్య మరికొందరు నాయకులు

## ఆపరేషన్ సింధూర్ పై వసంత్ ప్రశంసలు



ప్రజా భూమి గండేపల్లి.

పాక్ లో ఉగ్రవాద స్థావరాలు పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కి గండేపల్లి మండలం టిడిపి యువ నాయకుడు మరియు మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ప్రశంసలు కురిపించారు. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని వసంత్ తెలిపారు. దేశ భద్రతను కాపాడే యోధులను చూసి గర్వంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా సోపియా ఖురేషి, వ్యోమికా సింగ్ లకు అభినందనలు తెలిపారు

## కలసికట్టుగా పనిచేద్దాం.. కూటమి పార్టీల కూసాలు కదిలిద్ధాం :చెవిరెడ్డిమోహిత్ రెడ్డి

ప్రజా భూమి, తిరుపతి రూరల్




తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పార్టీ కార్యాలయం వద్ద చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండల పార్టీ నేతలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీలో కీలక పదవులు ఇప్పించి, తగిన గుర్తింపు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పలుకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ నేతలతో సమావేశమైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల్లో గెలుపు, ఓటమి దైవ నిర్ణయమని.. ప్రజలకు తోడుగా నిలబడితే భవిష్యత్తులో మనందరికీ మంచి జరుగుతుందన్నారు. ప్రతిపక్షంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కష్టపడుదామని.. కలసి కట్టుగా పోరాడి కూటమి పార్టీల కూసాలు కదిలించాలని పిలుపు ఇచ్చారు. ప్రజలకు తోడుగా నిలబడితే భవిష్యత్తులో మంచి జరుగుతుందని పార్టీ నేతలకు తెలియజేశారు. జగనన్నను స్ఫూర్తిగా తీసుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని నేతలు అందరికి విజ్ఞప్తి చేశారు. రాజకీయాల్లో కలసి కట్టుగా పనిచేస్తే అద్భుత విజయాలను సొంతం చేసుకోవచ్చు.. గత ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేశారు.. ప్రజలు మార్పు కోరుకున్నారు.. అధికారం పోయింది.. మళ్లీ అధికారంలోకి వచ్చేంత వరకు మనం ప్రజల తరపున పోరాటం చేయాలి.. ఇప్పుడు మనకు పోరాడే సమయం వచ్చింది.. కలసికట్టుగా పనిచేద్దాం.. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుందాం.. మన పార్టీలో నాయకుల మధ్యన ఏదైనా చిన్న, చిన్న విభేదాలు వుంటే పరిష్కరించుకుందామని సూచించారు. ఒక కుటుంబంలో వున్న నలుగురు మధ్యన విభేదాలు వస్తుంటే ఇంత పెద్ద పార్టీలో విభేదాలు రావడం సహజమే అయినా ఆ కుటుంబంలో ఎవ్వరికి ఆపద వచ్చినా అందరూ ఒక్కటై పోరాడుతారు.. అలాగే మన పార్టీ కూడా ఒక కుటుంబం వంటిది.. చిన్న పాటి విభేదాలను పక్కనపెట్టి పోరాటానికి ఐక్యతతో కలసి రావాలని అభ్యర్థించారు. ప్రతి పక్షం మన పార్టీకి కొత్త ఏమీ కాదని, పోరా టాలతో పుట్టిన పార్టీ పోరాడటంలో జగనన్నను మించిన లీడర్ ఎవ్వరు లేరన్న విషయం గుర్తుంచుకుని పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.. మీలో ఒక్కనిగా.. మీ కుటుంబం సభ్యునిగా ఎవ్వరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని, ఎప్పుడూ పార్టీ కార్యక్రమాలే కాదు, వ్యక్తిగతంగా ఏ కార్యక్రమానికి పిలిచినా వస్తానని , మనమందరం కలసి మెలసి పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చోబెట్టాలని విన్నవించారు.

### తప్పు చేసిన పోలీసులను ప్రశ్నించాలి.

మండలంలో ఏ ఒక్క నాయకుడుని అయినా పోలీసులు బెదిరించి తప్పుడు కేసు పెడితే ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి వారిని ప్రశ్నించాలి, అతనిని బయటకు తీసుకు వచ్చేంత వరకు పోరాడితే పోలీసులు కూడా చట్టాన్ని అతిక్రమించి అడ్డదిడ్డంగా పనిచేసే అవకాశం ఉండదు అన్న నిజం తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు ఎక్కడ తప్పు చేసినా నిలదీస్తే మరోసారి ఆ తప్పు జరగకుండా భాద్యతతో పనిచేస్తారని, ఆ పోరాటంలో మీతో పాటు తాను కూడా వస్తానన్నారు. పోరాడితే పోయేది ఏమీ లేదు.. మహా అయితే ప్రజలకు మేలు జరుగుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలన్నారు. అధికారం చేతిలో వున్నప్పుడు అందరూ మన దగ్గరకు వస్తారు. ప్రతిపక్షంలో మనకు దగ్గరగా వున్నవారి చేయిని ఎట్టి పరిస్థితుల్లో వదలనని మాట ఇచ్చారు. చివరగా పార్టీ పదవులు పొందిన వారంతా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎపియుడబ్ల్యూజే ప్రతినిధి బృందం

### సిఎం ను కోరిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ జూన్ 1వ తేదీ నాటికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, ఒంగోలు లో జరుగు యూనియన్ 36 వ రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలని కోరుతూ ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియూడబ్లూజే) రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ఐజేయు కార్యదర్శి డి.సోమ సుందర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధి బృందం బుదవారం రాత్రి సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలవడం జరిగింది.

ఈ సందర్భంగా ఐవి సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘ కాలంగా, గత 7 దశాబ్దాలకు పైగా నిరంతం కృషి చేస్తున్న యూనియన్ 36 వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో జరుగన్నాయని అన్నారు. 2002 వ సంవత్సరంలో ఎపియుడబ్లూజే రాష్ట్ర మహాసభలు ఒంగోలు లో జరిగాయని, ఆ సభలకు నాడు ముఖ్యమంత్రి హోదాలో హాజరు కావడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి గుర్తు చేశారు.కావున త్వరలో జరగబోవు యూనియన్ మహాసభ కు హాజరు కావాలని కోరగా, అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. నాడు ఉమ్మడి రాష్ట్రంలో 1996 వ సంవత్సరంలో జర్నలిస్టు లందరికీ అక్రిడిడేషన్లు ఇచ్చింది కూడా తమ ప్రభుత్వమేనని, అలాగే త్వరలో అర్హులైన వారందరికీ ఆక్రిడిటేషన్లు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపియుడబ్లూజే ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసిన వారిలో ఎపియుడబ్లూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ఐజేయు కార్యదర్శి డి.సోమ సుందర్ వెంట ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, విజయవాడ నగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయరాజ్, ప్రకాశం జిల్లా యూనియన్ అధ్యక్షులు ఎన్ వి రమణ లు వున్నారు.

## ఆపరేషన్ సింధూర్ అద్భుతం, అభినందనీయం- ఉగ్రవాద శిబిరాల మీద దాడి సాహసోపేతం

### - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప



ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించడం అద్భుతం, అభినందనీయం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసి రెడ్డి అన్నారు. మే7 న తెల్లవారుజామున భారత రక్షణ దళాలు పాకిస్తాన్ లోని నాలుగు, ఆక్రమిత కాశ్మీర్ లోని ఐదు ఉగ్రవాద శిబిరాల మీద దాడి చేయడం సాహసోపేతమన్నారు. పాక్ పౌరుల మీద గానీ, సైనిక స్థావరాల మీద గానీ దాడి చేయకుండా కేవలం ఉగ్రవాద శిబిరాల మీద మాత్రమే దాడి చేయడం రక్షణ దళాల సామర్థ్యానికి, ఖచ్చితత్వానికి నిదర్శనమన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడు కోవడం మనందరి కర్తవ్యమని అన్నారు. ఉగ్రవాదుల బారినుండి పౌరులను రక్షించుకోవడం మన బాధ్యత అని, ఈ కర్తవ్య నిర్వహణలో మన రక్షణ దళాలు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమన్నారు. రక్షణ దళాలు తీసుకునే ఏ చర్యకైనా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, ఈ సమయంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పార్టీలకు, మతాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా భారతీయులందరూ ఒక్క తాటిపై నిలబడడం గర్వకారణమన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిం చడం మానుకొని ఆ దేశ అభివృద్ధిపై, ప్రజల సుఖ శాంతులపై దృష్టి సారిస్తే మంచిదన్నారు.

## బ్రహ్మంగారి ఆరాధన సందర్భంగా అన్నదానం నిర్వహించిన బెస్త (గంగపుత్ర)అన్నదాన సత్రం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




ఆరాధన గురుపూజ మహోత్సవాల సందర్భముగా కులాలకు మతాలకు అతీతంగా బెస్త గంగాపుత్ర అన్నదాన సత్రం నందు శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దీవెనలతో బ్రహ్మంగారి మఠం పాతురు నందు గత 40 సంవత్సరాలు గా అన్నదానం నిర్వహిస్తూ భక్తుల చందాలు మరియు సహాయ సహకారాలతో ఇప్పటి వరకు నడిపిస్తు, చేయూతనిచ్చిన ప్రతిఒక్కరికి బెస్త (గంగపుత్ర)అన్నదానం తరపున ధన్యవాదములు తెలుపుతు న్నాము. యవ్వన్మంది భక్తులకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన సమయంలో వచ్చిన భక్తులకు 6వ తేదీ నుండి మన అన్నదాన సత్రం నందు మూడు రోజులు నిరంతరంగా అన్నదాన కార్యక్రమం మొదలు చేయడం జరిగింది. కావున మన బెస్తగంగాపుత్ర పెద్దలు సోదరుల అందరూ పాల్గొని కార్యక్రమాన్ని ఈ విజయవంతం చేయ వలసిందిగా కోరుకుంటున్నాం. ఆరాధన కు వచ్చిన భక్తులు అందరూ ఈ అన్నధాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని బెస్త గంగపుత్ర అన్నదాన సత్రం తరపున కోరుచున్నాము అన్నారు.కుల మతాలకు అతితముగా అన్నదాన కార్యక్రమము జరుగును ఈ యొక్క అన్నదాన కార్యక్రమములో పాల్గొని విజయవంతం చేయాలని భక్తాదులను కోరడమైనది.ఈ కార్యక్రమానికి ప్రత్యేకించి సహకరించిన ధాతలకి పేరు పేరున ధన్యవాదలు తెలలిపారు.

## వైభవంగా బ్రహ్మంగారి రథ ఉత్సవం
### మఠం ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




బ్రహ్మంగారి రథ ఉత్సవం గురువారం సాయంత్రం 4 గంటల నుండిఅంగ రంగ వైభవంగా బ్రహ్మంగారి మాడవిధులలో జగద్గురు శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి రథ ఉత్సవం వేలాది మంది భక్తుల నడుమ, మఠం పూర్వపు పిటాధిపతి శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వాసంత వేంకటేశ్వర స్వామి వారి కుమారులు, మరియు ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ మరియు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో వైభవంగా రథ ఉత్సవం సాగింది. ఈ ఉత్సవాణి చూడటానికి ఇతర రాష్టాల నుండి కూడా భక్తులు వేలాదిగా తరలి వచ్చి విరివిగా ఉచిత అన్నదానలు, సీతలపానీయలు, మజ్జిగ, ఎవరికి తోచిన విధంగా వారు. భక్తులకు సేవ చేయుట కొరకు వచ్చిన వారు, ఈ రథ ఉత్సవం లో పాల్గొని ఆ వీరబ్రహ్మేంద్ర స్వామి దీవెనల కోసం, మరియు వారి పుణ్యం కోసం స్వామివారిని దర్శించి రేపటి రోజున మహానైవేద్యం తో ముగిసే ఈ శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రంహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలు. ఈ ఉత్సవాలలో ఎలాంటి అసంఘటనలు జరగ కుండా అన్ని విధాలుగాసహకరించిన పోలీస్ వారికీ మరియు మండల అధికారులకు మరియు నాయకులకు ప్రతి డిపార్ట్మెంట్ వారికీ ధన్యవాదములు తెలిపారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677